సాక్షి 24|7
విజయనగరం
సోమవారం 21-8-2017

శ్రమించి.. చోటు సంపాదించి...



కబడ్డీ అంటే ఆ కుర్రోడికి ప్రాణం. పేదరికం వెక్కిరిస్తున్నా ఉదయం లేచిన నుంచి సాయంత్రం వరకు ఆటే శ్వాసగా గడిపాడు. గురువుల సలహాలతో ఆటలో కఠోర సాధన చేశాడు. ప్రో కబడ్డీలో తెలుగు టైటాన్స్ జట్టులో చోటు సంపాదించిన ఏకైక తెలుగు క్రీడాకారునిగా పేరుకెక్కాడు. ప్రస్తుతం సాగుతున్న ఐదో సీజన్ ఆటలో విద్యలనగరం సత్తా చూపేందుకు ఉత్సాహప డుతున్నాడు. ఆ 19 ఏళ్ల కుర్రాడే మన నెల్లిమర్ల మండలం థామస్‌పేటకు చెందిన పాండ్రంకి జ్యోతివరప్రసాద్.

వివరాలు సీఎస్‌లో...



సంవత్సరం	రుణ లక్ష్యం	గ్రౌండింగ్ అయినవి	అందాల్సిన రాయితీ	అందిన రాయితీ
2013-14	మంజూరు కాలేదు	-	-	-
2014-15	1601 యూనిట్లు	491	రూ.7.12 కోట్లు	రూ.2.2 కోట్లు
2015-16	1019 యూనిట్లు	144	రూ.6.4కోట్లు	-
2016-17	215 యూనిట్లు	-	రూ.1.60 కోట్లు	-
2017-18	756 యూనిట్లు (రుణ లక్ష్యం రూ.7.55 కోట్లు)			-

విద్య, వైద్య, ఆరోగ్య సదుపాయాలు వారికి ఇప్పటికీ ఆమడ దూరమే. కనీసం రుణ మందితే స్వయం ఉపాధి పొందుదామని, ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచు కుందామని ఆశించిన గిరిపుత్రులకు నిరాశే ఎదురవుతోంది. పాలకులు, అధికారుల కరుణలేకపోవడంతో దరఖాస్తు చేయడమే తప్ప చేతికి రుణం అందడం లేదు. వ్యయప్రయాసల కోర్చి బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా మొండిచేయి చూపుతున్నారు. రుణాలు రికవరీ చేయలేమంటూ బ్యాంకర్లు ముఖం చాటేస్తున్నారు. ఫలితం.. రుణాలు కొండెక్కడం లేదు. గిరిజనుల బతుకులు మారడం లేదు. దీనికి నెరవేరని ట్రైకార్ రుణాల లక్ష్యం.. గ్రౌండింగ్ కాని యూనిట్లు.. అందని రాయితీలే నిలువెత్తు నిదర్శనం.

కొండెక్కని ట్రైకార్ రుణాలు..!

- 2016-17 సంవత్సరంలో రుణాల ఊసేలేదు
- 2015-16 లక్ష్యం నెరవేరలేదు
- 2014-15లో 1601 యూనిట్లకు ఇచ్చినవి 491 యూనిట్లే
- బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న గిరిపుత్రులు
- రుణాల మంజూరుకు ఆసక్తి చూపని బ్యాంకర్లు
- రికవరీ చేయలేమంటూ మొండిచేయి చూపుతున్న వైనం
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఆవేదనలో లబ్ధిదారులు

పార్వతీపురం టౌన్:

గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ఏటా మంజూరు చేసే ట్రైకార్ రుణాలు గిరిజనుల చేతికి చేరడం లేదు. రుణాలు అందించడంలో అధికారులు, బ్యాంకర్ల అలక్ష్యం గిరిపుత్రులకు శాపంగా మారింది. రుణ లబ్ధిదారుల జాబితాను తయారు చేసినా రుణాల మంజూరు 'ఎక్కడవేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా తయారైంది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి ఒక్క గిరిజనుడికీ రుణం అందలేదు. దరఖాస్తుదారులందరూ

- మిగతా 2వపేజీలో ▶

విచారణ ఉత్తిదే..!

- గర్భిణి, బాలింత మృతిపై విచారణలో వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం
- నెలరోజులైనా ముందుకు సాగని దర్యాప్తు
- ఆందోళనకు సిద్ధమవుతున్న గిరిజన సంఘాలు

- 3లో

భలే వ్యాపారం

- ప్రభుత్వ రాయితీలను డిపాజిట్ చేస్తున్న బ్యాంకర్లు
- చేతికందని పూర్తిస్థాయి రుణం
- యూనిట్ల ఏర్పాటుకు ఆటంకం
- ఆందోళనలో లబ్ధిదారులు

- 16లో



సరదా సరదాగా...

సాలూరులో సండే.. సందడిగా సాగింది. మున్సిపల్ ఉద్యోగులు, కౌన్సిలర్లు, సాలూరు పట్టణ వాసులు ఆటపాటలతో ఆనందగా గడిపారు. నృత్యాలతో హోరెత్తించారు. యోగాసనాలతో మానసిక ప్రశాంతత పొందారు. ఆటల్లో విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు.

- వివరాలు సీఎస్‌లో...

ఆమె అధ్యాయం ముగిసిపోయింది

- 'జీవకారుణ్యం'లో కన్ను మూసిన విజయనగరం వాసి


కొమ్మూరి నాగమ్మ

రాజానగరం: జీవిత చరమాంకంలో ప్రేమను పంచాల్సిన బంధువులు నిర్ధాక్షిణ్యంగా రోడ్డున పడేస్తే జీవకారుణ్యం ఒడికి చేరిన ఓ వృద్ధురాలు మూడు వారాలు కూడా అక్కడ వారి సేవలు అందుకోకుండా తనువు చాలించింది. సుమారు 80 ఏళ్ల దాటిన కొమ్మూరి నాగమ్మ చేత శరీరంలో ఓపిక ఉన్నత కాలం సేవలు చేయించుకున్న బంధువులు ఆమె అనారోగ్యానికి గురికావడంతో చికిత్స చేయిస్తానని చెప్పి విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, కర్లం గ్రామం నుంచి తీసుకువచ్చి రాజానగరంలోని సాయిబాబా మందిరం వద్ద పంచవటి పక్కన వదిలేసి పోయిన సంగతి విదితమే. నాలుగు రోజుల పాటు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నరకయాతన పడుతున్న ఆమెను సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి సహకారంతో ఈనెల 4న రాజమహేంద్రవరంలోని జీవకారుణ్య సంఘానికి చేర్చారు. 16 రోజులపాటు అక్కడ తనలాగే మరెందరో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో కలసి ఉన్న ఆమె ఆదివారం కన్ను మూసింది. జీవకారుణ్యం సంఘం ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు అక్కడకు వెళ్లి ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె మృతదేహాన్ని కైలాసభూమికి తరలించారు.

కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా పోరాటం

రణస్థలం: కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొవ్వాడ అణుపార్కు వ్యతిరేక కమిటీ ఉద్యమ నాయకుడు డి.గోవిందరావు, పి.తేజేశ్వరరావు, సీహెచ్ అమ్మన్నాయుడు ఎన్.వి.రమణలు స్పష్టం చేశారు. రణస్థలంలోని సీఐటీయూ కార్యాలయంలో అణుపార్కు వ్యతిరేక ఉద్యమ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ, ఎగ్జిబిషన్ ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. అమెరికాలో అణు విద్యుత్ ప్లాంట్ ప్రమాదమైనప్పుడు ఆంధ్రాకు ముప్పు వాటిల్లదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే కొవ్వాడ అణుపార్కును అడ్డుకుంటామని చెప్పిన చంద్రబాబు, కళా వెంకటరావులు ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

పర్యాటక దినోత్సవ పోటీలకు ఆహ్వానం

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగు అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్టు ఏయూ సమన్వయకర్త ఆచార్య ఎన్.సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రెజెంటేషన్, క్విజ్, టూరిజం ఫొటోగ్రఫీ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 30వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

- సుస్థిర పర్యాటకం–అభివృద్ధికి ఒక సాధనం అంశంపై పోస్టర్ పెయింటింగ్ పోటీ ఉంటుంది. ఈ అంశం ఆధారంగా స్పాట్ పెయింటంగ్ చేయాల్సి ఉంటుంది.
- పేపర్ ప్రెజెంటేషన్‌లో టూరిజం–ఏన్ ఎకనామిక్ అండ్ సోషల్ ఫినామినా, అర్బన్ టూరిజం అండ్ కల్చరల్ హెరిటేజ్, హాస్పిటాలిటీ, టూరిజం మేనేజ్‌మెంట్ మార్కెటింగ్, టూరిజం అండ్ ఎన్విరాన్‌మెంట్, ఎంటర్‌ప్యూనర్‌షిప్ ఇన్ టూరిజం అండ్ హాస్పిటాలిటి, సస్టైనబుల్ టూరిజం–ఏ టూల్ ఫర్ డెవలప్‌మెంట్, జీఐఎస్ అప్లికేషన్ ఇన్ టూరిజం, డెస్టినేషన్ మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్, టూరిజం ప్లానింగ్ రీజినల్ డెవలప్‌మెంట్, న్యూ టైప్స్ ఆఫ్ టూరిజం అంశాలపై వ్యాసాలు రాయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధికి ఉపకరించే అంశాలను దీనిలో ప్రస్తావించి, వివరించాలి. నాలుగు వేల పదాలకు మించకుండా వ్యాసం ఉండాలి.
- క్విజ్ పోటీల్లో 60 శాతం ప్రశ్నలు ఏపీ పర్యాటకంపైన మిగిలిన 40 శాతం ప్రశ్నలు వర్తమాన అంశాలపై ఉంటాయి. ఒక్కో బృందంలో ఇద్దరు విద్యార్థులు ఉండాలి.
- ఏపీ పర్యాటక ముఖచిత్రాన్ని ప్రతిబింబించే విధంగా ఫొటోలు ఉండాలి. ఒక్కో విద్యార్థి గరిష్టంగా మూడు ఫొటోలను పోటీకి పంపవచ్చును. 2.5 మెగా పిక్సిల్స్‌కు తగ్గకుండా నాలుగు వేల మెగా పిక్సిల్స్‌కు మించని క్వాలిటీ కలిగి ఉండాలి. ఒక ఒరిజినల్ ప్రింట్, సాఫ్ట్ కాపీలను విద్యార్థి తమ స్వీయ లేఖను జరపరచి అందించాలి. డిజిటల్ సాంకేతిక సహకారంతో తీర్చిద్దిన ఫొటోలను పరిగణనలోకి తీసుకోం. జేపీఈజీ ఫార్మాట్‌లో 4 ఎంబీల కంటే తక్కువ నిడివితో ఫొటోలను పంపాల్సి ఉంటుంది.
- పోస్టర్ పెయింటింగ్, క్విజ్ పోటీలను జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తారు. విశాఖపట్నంలో వచ్చేనెల 6న ఉదయం 10 గంటలకు ఎంబీఏ అనెక్స్ భవనం (ఏయూ అవుట్‌గేట్ వద్ద), శ్రీకాకుళంలో వచ్చేనెల 7న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో, విజయనగరం ఎంఆర్ పీజీ కళాశాలలో వచ్చే నెల 8న ఉదయం 10 గంటలకు పోటీలు నిర్వహిస్తాం. శ్రీకాకుళం సమన్వయకర్తగా ఆచార్య టి.కామరాజు (81794 08030), విజయనగరం సమన్వయకర్తగా డాక్టర్ పి.హనుమంతరావు(94410 13279) వ్యవహరిస్తారు.

ఇతర సమాచారం ఏయూ వెబ్‌సైట్ www. andhrauniversity. ed-u. in, ఏయూ సమన్వయకర్త ఆచార్య ఎన్.సాంబశివరావు(98481 70274) నుంచి పొందవచ్చును. విజేతలకు వచ్చేనెల 27న పర్యాటక శాఖ నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేస్తారు.

ఆధిక్యంలో గుంటూరు

- రెండో ఇన్నింగ్స్‌లో ఆచితూచి ఆడుతున్న విజయనగరం
- నేడు మ్యాచ్‌కు చివరి రోజు

ఒంగోలు: గుంటూరు–విజయనగరం జట్ల మధ్య స్థానిక శర్మా కాలేజీలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో విజయనగరం జట్టు కష్టాలను అధిగమించేందుకు శ్రమిస్తోంది. తొలి రోజు 2 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు జట్టు ఆచితూచి ఆడుతూ జట్టు పటిష్ట స్థితికి చేరేందుకు కృషిచేసింది. అందులో భాగంగానే జట్టు కెప్టెన్ ఎస్‌కె రషీద్ 184 బంతులను ఎదుర్కొని 59 పరుగులు చేశాడు. అతనికి జతగా జి.సాల్మన్‌జాయ్ 115 బంతుల్లో 24 పరుగులు చేయడంతో 79.2 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి 161 పరుగుల వద్ద గుంటూరు ఆలౌటైంది. విజయనగరం జట్టు బౌలర్ వి.వాసు 27.2 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి 14 ఓవర్లలో కనీసం ఒక్క పరుగు కూడా ఇవ్వలేదు. మిగిలిన 13.2 ఓవర్లలో కేవలం 32 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు కూల్చాడు. అతనికి జతగా టి.దీపుభార్గవ్ 20 ఓవర్ల పాటు బౌలింగ్ వేసి 42 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టడంతో భారీ స్కోరు సాధించాలనే గుంటూరు జట్టు తహతహకు బ్రేక్ పడింది. అయితే విజయనగరం జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 50 పరుగులు మాత్రమే చేయడంతో గుంటూరు జట్టుకు 111 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విజయనగరం జట్టు ఆచితూచి ఆడుతోంది. మ్యాచ్‌కు మరో రోజు వ్యవధి ఉండడంతో వికెట్లను కాపాడుకునేందుకు ప్రాధాన్యత ఇచ్చింది. 30 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి రెండు వికెట్ల నష్టానికి 53 పరుగులు చేసి కష్టాలను అధగమించేందుకు శ్రమిస్తోంది. ఎస్.హరీష్, ఎం.రవికిరణ్‌లు చెరో 12 పరుగులతో అజేయంగా క్రీజులో కొనసాగుతున్నారు.

గుంటూరు జట్టులో బి.అక్షయ్‌కుమార్ , పి.హరీష్‌లు చెరో వికెట్ పడగొట్టారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి విజయనగరం జట్టు ఇంకా 58 పరుగులు వెనుకబడి ఉంది. దీంతో మూడోరోజైన సోమవారం పరిస్థితిని అంచనావేస్తే గుంటూరు గెలుపు లేదా మ్యాచ్ డ్రాకే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయని క్రీడానిపుణులు పేర్కొంటున్నారు.

కొండెక్కని ట్రైకార్ రుణాలు..!

మొదటి పేజీ తరువాయి

రుణాల కోసం ఎదురు చూస్తున్నా నిరాశే ఎదురవుతోంది. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఆసక్తి చూపడంలేదు. ఇప్పటికీ యూసీ అప్‌లోడ్ చేయలేదు. ఏడాది కాలంగా రుణ అర్హత పొందిన లబ్ధిదారులు కలెక్టర్, ఐటీడీఏ పీవో కార్యాలయాల చుట్టూ తిరిగి గ్రీవెన్స్‌సెల్‌లో వినతులు సమర్పిస్తున్నా స్పందన లేకపోతోంది.

2015–16 ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన యూనిట్‌లు ఇంకా కొన్ని గ్రౌండింగ్ చేయాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా 2016–17 ఆర్థిక సంవత్సరానికి ట్రైకార్ రుణాలు 215 యూనిట్లకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరికి ప్రభుత్వం రూ.2.72 కోట్లు రుణ లక్ష్యంగా నిర్దేశించింది. అయితే ప్రభుత్వం తరపున అందించాల్సిన రాయితీ రుణం రూ.1.60 కోట్లు కూడా రిలీజ్ చేసింది. బ్యాంకర్లు అందించాల్సిన రూ.1.11 కోట్లు రుణాన్ని మాత్రం రిలీజ్ చేయడంలో అలసత్వం వహిస్తున్నారు. దీంతో ఏడాది కాలంగా రుణాలు అందడంలేదు. టెంట్ హౌస్‌లు, గొర్రెలు, గేదెలు, ఆవులు, కిరాణా దుకాణాలు పెట్టుకుని ఆర్థికంగా ఎదుగుదామనుకున్న గిరిపుత్రుల ఆశలు నిర్జీవమవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్టీ జాతాపు, కొండదొర, ఎరుకల వంటి కులాలవారికి 60 శాతం, పీటీజీ గ్రామాల పరిధిలోని సవర, గదబ కులాల ప్రజలకు 90 శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తుంది.

రికవరీయే సమస్య..

ట్రైకార్ రుణాల కింద లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు మందుకు రాకపోవడానికి రికవరీనే సమస్యగా చూపుతున్నారు. అప్పుగా ఇచ్చిన రుణాన్ని లబ్ధిదారుల నుంచి వసూలు చేయాలంటే బ్యాంకర్లకు చుక్కలు కనిపిస్తున్నాయని వాదిస్తున్నారు. దీనివల్లే ట్రైకార్ రుణ లక్ష్యాలు చేరుకోలేకపోతున్నామని చెబుతున్నారు.

రుణాలు అందజేయడం లేదు..



ప్రభుత్వం ప్రస్తుతం ఏ రకమైన రుణాలు మంజూరు చేయడం లేదు. దరఖాస్తు చేసి ఏడాది గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం, బ్యాంకర్ల నుంచి ఎలాంటి రుణ సమాచారం అందలేదు. నిరుద్యోగులకు ఆసరాగా ఉండాల్సిన ప్రభుత్వం రుణాలను మంజూరు చేయడంలో చిత్తశుద్ధి చూపించడం లేదు. రెండేళ్లుగా రణాలకోసం ఎదురు చూస్తున్నా ఇంతవరకు రుణం మంజూరు కాలేదు.

– దప్పుకోట అశోక్, తులసివలస

బ్యాంకర్లతోనే సమస్య..



ట్రైకార్ రుణ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి జాప్యం జరగలేదు. ఇప్పటికే రాయితీ మొత్తాన్ని రిలీజ్ చేయడం జరిగింది. బ్యాంకర్లు యూసీ అప్‌లోడ్ చేసి ట్రైకార్ ఎమ్‌డీకి పంపించాలి. ఆ దిశగా బ్యాంకర్లు చొరవచూపడం లేదు. ఆగస్టు నెలాఖరునాటికి పూర్తిస్థాయిలో లబ్ధిదారుల వివరాలతో గ్రౌండింగ్ చేసి రిపోర్టును అందించాలని ఆదేశం ఉంది. ఆ దిశగా బ్యాంకర్లతో సమీక్షిస్తున్నాం. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం.

– వి.ఎస్.ప్రభాకరరావు, పార్వతీపురం ఐటీడీఏ ఏపీవో

ఆదిత్యుని దర్శనం అద్భుతం


అరసవల్లి: ఆదిత్యుని చిత్ర పటాన్ని జస్టిస్ రజనీకి అందజేస్తున్న ఈవో శ్యామలాదేవి

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి దర్శనం ఎంతో అద్భుతమైన అనుభూతి కలిగించిందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రజని అన్నారు. ఆదివారం ఉదయం అరసవల్లి ఆదిత్యుడిని ఆమె దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సమీపంలో ఇలాంటి క్షేత్రం ఉండటం ఎంతో విశేషమన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈవో శ్యామలాదేవి, ప్రధాన అర్చకుడు శంకరశర్మ తదితరులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో దర్శనాన్ని చేసుకున్నా రు. స్వామి వారి శేషవస్త్రాలతో పాటు ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈవో శ్యామలాదేవి స్వామి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బలివాడ దయానిధి, తహసీల్దా ర్ సుధాసాగర్, వన్ టౌన్ ఎస్సై చిన్నంనాయుడు ఉన్నారు. కాగా, ఆదివారం సందర్భంగా ఆదిత్యునికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వర్షం ప్రభావం ఉన్నా భక్తులు బారులు తీరారు. అంతకు ముందు ఇంద్ర పుష్కరిణిలో పవిత్ర స్నానాలు చేసి సూర్యనమస్కార పూజలు చేయించుకున్నారు.

–గత నెల 23న గుమ్మలక్ష్మీపురానికి చెందిన తోయక అనసూయ అనే గర్భిణికి సకాలంలో వైద్యం అందక మృతి.
–సాలూరులో చింతాడ చిన్నమ్మ అనే బాలింత కూడా అంబులెన్స్‌లో ఆక్సిజన్ అందక మృత్యువాత.

విచారణ ఉత్తిదే!

- గర్భిణి, బాలింత మృతిపై వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం
- నెల రోజులైనా పట్టించుకోని వైనం



డీఎంహెచ్‌ఓ కార్యాలయం

విజయనగరం ఫోర్ట్: వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యానికి ఈ రెండు సంఘటనలకు మించిన ఉదాహరణలు అక్కర్లేదేమో. ఈ రెండు ఘటనలపై జిల్లా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్‌లు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని వైద్యాధికారులను ఆదేశించారు. జేసీ–2, డీఎంహెచ్‌ఓ, డీసీహెచ్‌ఎస్‌లతో కూడిన విచారణ కమిటీని కూడా నియమించారు. నెల రోజులు కావస్తున్నా నేటికీ విచారణ మాత్రం జరగలేదు. సంఘటన జరిగిన రెండు, మూడు రోజుల్లో విచారణ చేపడితే ఏమైనా ఆధారాలు లభ్యమయ్యే పరిస్థితులు ఉంటాయి. అలా కాకుండా రోజుల తరబడి విచారణ చేపట్టకపోతే సాక్ష్యాధారాలు తారుమారయ్యే అవకాశం ఉంది. సంఘటన జరిగిన సమయంలో మంత్రి, కలెక్టర్ స్పందన చూసి బాధితులు తమకు న్యాయం జరుగుతుందని భావించారు. కానీ అది కాస్త ఉత్తిదేనని తేలిపోయింది. అప్పట్లో అంత హడావుడి చేసిన పాలకులు, అధికారులు తరువాత దాన్ని విస్మరించడం వెనుక ఏం జరిగిందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

నీరుగార్చే యత్నం...

విచారణ చేపట్టకుండా నీరుగార్చే యత్నం జరుగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్లే విచారణను జాప్యం చేస్తున్నారని వాదన వినవస్తోంది. గర్భిణి అనసూయను సకాలంలో ఆసుపత్రికి చేర్చలేదనే ఆరోపణలపై 108 పైలట్, ఈఎంటీలను సంఘటన జరిగిన ఐదు రోజుల్లో సస్పెండ్ చేశారు. కానీ వైద్య సిబ్బందిపై ఇంత వరకు విచారణ చేపట్టలేదు. దీంతో అధికారుల తీరుపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని డీఎంహెచ్‌ఓ పద్మజ వద్ద సాక్షి ప్రస్తావించగా రెండు, మూడు రోజుల్లో విచారణ చేపడతామని చెప్పారు.

గుట్కా స్వాధీనం


స్వాధీనం చేసుకున్న గుట్కా, వ్యాపారితో ఎల్విన్‌పేట పోలీసులు

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురంలో విక్రయించేందుకు ఉంచిన గుట్కా ప్యాకెట్లను ఎల్విన్‌పేట పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్విన్‌పేట సీఐ ఎస్.రాము మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు ఎస్‌ఐ కె.కిరణ్‌కుమార్ నాయుడు ఆధ్వర్యంలో తమ సిబ్బంది దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ.20వేలు విలువ ఉంటుందని, గుట్కా విక్రయించేందుకు నిల్వ చేసిన వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుట్కా విక్రయాలపై దాడులు ముమ్మరం చేశామన్నారు. ఎవరు విక్రయించినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

ఖైనీలు,గుట్కాలు స్వాధీనం

బొబ్బిలి రూరల్: పట్టణంలో రైల్వేస్టేషన్‌లో రాయఘడ నుంచి బొబ్బిలి తీసుకు వస్తున్న రూ.7వేల విలువైన ఖైనీలు ,గుట్కాలను ఆదివారం సీఐ వై.రవి ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాయఘడ పాసింజర్‌లో రాయఘడ నుంచి ఖైనీలు, గుట్కాలు తీసుకువస్తున్న మండలంలో చింతాడకు చెందిన బండి కాంతారావు నుంచి స్వాధీనం చేసుకుని కాంతారావును అరెస్టు చేసినట్లు సీఐ వై.రవి తెలిపారు. ఖైనీలు, గుట్కాలు, మద్యం ఎవరు అక్రమంగా నిల్వ ఉంచినా, తరలించినా అమ్మకాలు సాగించినా కఠినంగా వ్యవహరిస్తామని సీఐ హెచ్చరించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


విజయనగరం-పాలకొండ రహదారిలో కూలిపోయిన మర్రి చెట్టు

నెల్లిమర్ల: నెల్లిమర్ల పట్టణ పరిధిలోని విజయనగరం–పాలకొండ రహదారిలో భారీ ప్రమాదం ఆదివారం తృటిలో తప్పింది. స్థానిక వేణుగోపాలపురం జంక్షన్లో ఆదివారం మధ్యాహ్నం సుమారు 12గంటల ప్రాంతంలో ఓ భారీ మర్రి చెట్టు ప్రధాన రహదారిపైనే కూలిపోయింది. అయితే ఆ సమయంలో అక్కడ ఏ వాహనాలూ ప్రయాణించకపోవడంతో ఎటువంటి ప్రమాదమూ సంభవించలేదు. చెట్టు కూలడానికి కొద్ది సెకన్ల ముందు ఓ ఆర్టీసీ బస్సు వెళ్లింది. అలాగే పలు ఆటోలు కూడా అప్పుడే ముందుకెళ్లిపోయాయి. ఆర్టీసీ బస్సుపై, వాహనాలపైగాని ఆ చెట్టు పడి ఉంటే భారీ ప్రాణనష్టమే జరిగి ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. కూలిపోయిన చెట్టు కాండం చాల కాలం క్రితమే పాడైంది. దీంతో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుళ్లిపోయి ఆదివారం మధ్యాహ్నం కూలిపోయింది. దీంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఇదేగాకుండా ఈ రహదారిలో పలుచోట్ల వృక్షాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వాటన్నింటినీ తొలగించాలని స్థానికులతో పాటు వాహన చోదకులు కోరుతున్నారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని పలువురికి గాయాలు

గజపతినగరం రూరల్: గజపతినగరం స్టేట్ బ్యాంకు సమీపంలో ఆదివారం జాతీయ రహదారి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు వ్యక్తులు గాయాల పాలైనట్టు స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే...బొండపల్లి మండలానికి చెందిన పీతల చంటి, ముద్దాడ అప్పలనాయుడు గజపతినగరం స్టేట్‌బ్యాంకు వద్ద ఉన్న ఏటిఎం కేంద్రం వద్దకు వెళ్లడానికి బైక్ నుంచి ప్రయత్నించగా ఎదురుగా వస్తున్న బొండపల్లి మండలం దేవుపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ వాక రామకృష్ణ బైక్‌లు ఢీకొన్నాయి. ఇందులో రామకృష్ణకు బలమైన గాయాలు కాగా కారులో విజయనగరం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. స్వల్ప గాయాలైన చంటి, అప్పలనాయుడులను 108 వాహనం ద్వారా విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మరో నాలుగో వ్యక్తికి కూడా చిన్నపాటి గాయాలైనట్లు సమాచారం.

పోలీసుల అదుపులో పేకాటరాయుళ్లు

గరుగుబిల్లి(కురుపాం): మండలంలోని శివ్వాంలో ఆదివారం సాయంత్రం పేకాట శిబిరంపై దాడులను నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్‌ఐ ఎస్.హరిబాబునాయుడు తెలిపారు.వారి నుంచి రూ.1200 స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట, బెట్టింగ్, మద్యం విక్రయాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంపై అవగాహన

- సీసీఎస్ డీఎస్పీ చక్రవర్తి
- వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న సీసీఎస్ డీఎస్పీ చక్రవరి

విజయనగరం టౌన్: జిల్లాలో విజయనగరం, నెల్లిమర్ల, పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి పట్టణ ప్రాంతాల్లో దొంగతనాల నియంత్రణకు, నివాస ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తుల కదలికలను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టమ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాల్‌పోస్టర్లను సిద్ధం చేసినట్లు సీసీఎస్ డీఎస్పీ ఎఎస్.చక్రవర్తి పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఏదైనా ప్రత్యేక పనులపై కుటుంబ సభ్యులతో కలిసి ఇల్లు విడిచి వెళ్లినప్పుడు ఈ లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టమ్ ద్వారా ముందుగా పోలీస్ శాఖకు సమాచారం అందిస్తే దొంగతనాలు జరగకుండా పోలీస్ శాఖ వారి ఇంటి ఆవరణలో నిఘా కెమెరాలను ఉచితంగా ఏర్పాటు చేస్తుందన్నారు. ఇంట్లోకి ఎవరైనా ప్రవేశించేందుకు ప్రయత్నించినప్పుడు, దొంగతనం చేసేందుకు ప్రయత్నం చేసినా, నిఘా కెమెరా స్థానిక పోలీసులకు వారి కదలికలను అందిస్తుందన్నారు. తద్వారా దొంగతనాలను నివారించేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను తమ ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్పీ జి.పాలరాజు ప్రత్యేక శ్రద్ధతో రూపొందించిన వాల్‌పోస్టర్లను ప్రజలకు అవగాహన కల్పించేందుకు పట్టణ ప్రముఖ కూడళ్లు, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, బస్, రైల్వేస్టేషన్‌లలో అతికించి సామాన్య ప్రజానీకానికి అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీసాల పట్టివేత


పట్టకున్న మద్యం సీసాలతో ఏఎస్‌ఐ నగేష్

గుర్ల(చీపురుపల్లి): మండలంలోని బెల్ట్ షాపుల నుంచి మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. పోలీసులు రాత్రిపూట గస్తీలు నిర్వహించడం వల్ల గ్రామాలలో మద్యం సీసాలు ఎక్కువగా దొరుకుతున్నాయి. మండలంలోని శనివారం రాత్రి పెనుబర్తి గ్రామంలో ఏఎస్‌ఐ నగేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న కిరాణా షాపులను పోలిసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో ముప్పిడి పాండురంగా కిరాణా షాపులో 12 మద్యం సీసాలు, జోల్ల పరమేశ్వరరావు కిరాణా షాపులో 14 మద్యం సీసాలు పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ నగేష్ తెలిపారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ కనకల బ్రహ్మేష్, కృష్ణమూర్తి ఉన్నారు.

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంస్థల ఫోన్ నంబర్లు

1)	సహజ సాంస్కృతిక సంస్థ	–	9440343479
2)	శ్రీమయూరీ నృత్యాలయ	–	8142106671
3)	భగవతీ నృత్యకళామందిర్	–	8106515599
4)	ఘంటసాల స్మారక కళాపీఠం	–	9908410884
5)	నర్తనశాల	–	9912880099
6)	వికాస తరంగిణి	–	9347522850
7)	పైడితల్లి అమ్మవారి దేవస్థానం	–	9491000710
8)	జ్ఞానసరస్వతీ ఆలయం	–	235896
9)	దేవాదాయశాఖ జిల్లా ఎసీ కార్యాలయం	–	222590
10)	టిటీడీ దేవస్థానం	–	222769
11)	కన్యకపరమేశ్వరీ దేవస్థానం	–	226080
12)	రామనారాయణం	–	9347017145
13)	గురుకృప యోగా శిక్షణాలయం	–	9248413970
14)	బ్రహ్మకుమారీస్	–	7680928786
15)	సాగి శివ సీతారామరాజు స్మారక కళాపీఠం	–	9440836911
16)	శ్రీనివాసా ఆర్ట్స్ అకాడమీ	–	9490010500
17)	కౌముదీ పరిషత్	–	9441749462
18)	తెలుగుభాషాపరిరక్షణా సమితి	–	9490462262
19)	సాయి ఫౌండేషన్	–	233466
20)	గురజాడ సాంస్కృతిక సమాఖ్య	–	9848145230
21)	గేట్ చారిటబుల్ ట్రస్ట్	–	9966288858
22)	ఆదిభట్ల ఆరాధన సంఘం	–	226826
23)	విజయభావన సాహితీసమాఖ్య	–	9440435262
24)	సాహితీ స్రవంతి	–	9441176882
25)	గిడుగు, తెలుగుభాషా, జానపద కళాపీఠం	–	9704798643
26)	ఎ.పి థియేటర్స్ అసోసియేషన్	–	9848293293
27)	అంట్యాకుల పైడిరాజు స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్	–	7306762835
28)	మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల	–	9440169699
29)	మహారాజ సంస్కృత కళాశాల	–	8790607303
30)	అమృత శ్రీవర్షిణి స్కూల్ ఆఫ్ డ్యాన్స్	–	9849812456
31)	రవికుమార్ నాట్యాలయ	–	9440461990
32)	వైష్ణవీ కళాక్షేత్రం	–	9618321537

నేటి కార్యక్రమాలు

- ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారికి వేకువ జామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ఈవో పీఎస్‌వీఎస్ భానురాజా తెలిపారు. అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు జరుపుతామన్నారు. రైల్వేస్టేషన్ వద్ద ఉన్న వనంగుడి ఆవరణలో చండీహోమం నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించి మొక్కుబడులు చెల్లించుకోవాలని కోరారు.
- స్థానిక శివాలయం వీధిలోని అతి పురాతన శివాలయంలో వేకువ జాము నుంచి అభిషేకం చేస్తామని ఈవో బీఎల్ నగేష్ తెలిపారు. భక్తులు తమ స్వహస్తాలతో స్వామివారికి అభిషేకాలు చేసుకోవచ్చన్నారు.
- స్థానిక ఎస్పీ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ఎస్పీ గ్రీవెన్స్‌సెల్ నిర్వహించనున్నారు. ఫిర్యాదుదారులు నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదుల అందజేయాలని ఎస్పీ ఎల్.కె.వి.రంగారావు తెలిపారు.

విజయనగరం టౌన్

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

- నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
30.5°	26.0°

నేడు : ఓ మోస్తరు వానపడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం, వేడిగా ఉండవచ్చు. గరిష్టం 31డి. కనిష్టం: 25డి.

రేపు : చిరుజల్లులు కురవొచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం రాత్రి వేడిగా ఉండవచ్చు. గరిష్టం 30డి. కనిష్టం: 26డి.

బుధవారం: చిరుజల్లులతో కూడిన ఓ మోస్తరు వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం: 30డి. కనిష్టం:26డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	944193650
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 92	రూ. 154	రూ. 164

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)


విశాఖపట్నం	360–00
విజయనగరం	364–00
శ్రీకాకుళం	364–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	30,200
బంగారం (22సి. 10గ్రా)	27,780
వెండి కిలో	40,500

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం• మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు • రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజ లో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

టీటీడీ సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు.
రూ.50 గదులు	–	ఖాళీ లేవు.
రూ.100 గదులు	–	ఖాళీ లేవు.
రూ.500 గదులు	–	ఖాళీ లేవు.

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు.
వసంతోత్సవం	–	ఖాళీ లేవు.
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు.

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	బతుకు చిత్రం
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	జనపథం
మ.12.00	ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	క్రైమ్ స్టోరీ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

ఖరీఫ్ కష్టమే

- 1746 హెక్టార్లకు గాను 70 హెక్టార్లలో వరినాట్లు పూర్తి
- నెలాఖరుతో పూర్తికానున్న ఖరీఫ్



గుంకలాం ఎండిపోయిన పెద్ద చెరువు



వరినాట్లు పడక ఖాళీగా ఉన్న పొలాలు



గుంకలాంలో మోటారుతో నీరుతోడి దమ్ము చేయిస్తున్న రైతు

విజయనగరం రూరల్: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అనుకున్న వర్షాలు కురవక వరినాట్లు ఆలస్యమవుతున్నాయి. ఆశించిన స్థాయిలో వర్షాలు లేక చెరువుల్లో నీరు చేరక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఏడాది ఖరీఫ్ కష్టమేనని రైతులు, అధికారులు అభిప్రాయపడుతున్నారు. మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల్లో 1746 హెక్టార్లలో వరి సాగు చేయాల్సి ఉంది. ఇందులో 90 శాతం మంది రైతులు వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేపడుతున్నారు. అయితే జూలై 15 నుంచి ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటినుంచి ఇప్పటివరకు ఆశించిన మేర వర్షం కురవకపోవడంతో వరినాట్లు ఆలస్యమవుతున్నాయి. నారు పోసిన 45 రోజుల్లో వరినాట్లు పడాల్సి ఉంటుంది. లేకపోతే వరినారు ముదిరిపోయే అవకాశం ఉంది. వరినాట్లు పోసి 30 రోజులు దాటినా ఆశించిన వర్షపాతం లేకపోవడంతో చెరువుల్లో చుక్క నీరు లేదు. ప్రతి రోజూ వర్షం పడుతున్నా చిన్నపాటి చినుకులే కావడంతో చెరువుల్లో నీరు చేరలేదు. మండలంలోని కొంతమంది రైతులు బోరుబావులు, నీటి కుంటలు ఉన్నచోట్ల మోటార్లతో నీరు తోడి 70 హెక్టార్ల వరకు వరినాట్లు పూర్తి చేశారు. మరో రెండు,మూడు రోజుల్లో వర్షాలు పడకపోతే నారుమడులు ఎండిపోయే ప్రమాదముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ. 5 వేలు పెట్టుబడి..

వర్షం ఆశించిన మేర లేకపోవడంతో వరినాట్లు ఆలస్యమవుతున్నాయి. మూడు రోజులుగా వర్షం కురవడంతో నీటి కుంట వద్ద ఉన్న పొలంలో వరినాట్లు పూర్తి చేశాం. ఎకరాకు రూ. 5 వేల నుంచి 6 వేల రూపాయల వరకు ఖర్చు అవుతోందిది.

– బలగ సత్యనారాయణ, రైతు, గుంకలాం

మరో 12 రోజులే గడువు

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 30 రోజులు దాటింది. 45 రోజుల్లో వరినాట్లు పూర్తికావాలి. మరో 10 రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షం పడకపోతే రైతులు ప్రత్యామ్నయంగా ఆరుతడి పంటలను సాగు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే వీటిపై ప్రతిపాదనలు పంపించాం.

– జి.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి

మట్టి విగ్రహాలనే పూజించాలి



కేంద్రమంత్రికి మట్టి విగ్రహం అందజేస్తున్న స్పార్క్ సొసైటీ ప్రతినిధులు

విజయనగరం ఫోర్ట్: మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. స్పార్క్ సొసైటీ, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు ఆశోక్‌గజపతిరాజుకు ఆదివారం మట్టి వినాయక ప్రతిమలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మట్టి వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాలగీత, పీవీ పద్మనాభం, కాశీవిశ్వేశరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల స్మారక కళాపీఠం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎంపికైన నూతన కార్యవర్గం ఇదే..

విజయనగరం టౌన్: ఘంటసాల స్మారక కళాపీఠం నూతన కార్యవర్గం ఎంపిక ప్రక్రియను ఆదివారం స్థానిక కోట వద్దనున్న అరవింద ఆశ్రమం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. భీష్మారావు మాట్లాడుతూ, గౌరవాధ్యక్షుడిగా పీవీ నరసింహరాజు (బుచ్చిబుబు), అధ్యక్షుడిగా మేకా కాశీవిశ్వేశ్వరుడు, ప్రధాన కార్యదర్శిగా దవళ సర్వేశ్వరరావు, కోశాధికారిగా వైవీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గ్రంధి విష్ణుమూర్తి, ఎం. అరుణకుమారి, దేవరాజు గోపాలకృష్ణ ఎంపికయ్యారన్నారు. వీరితో పాటు సహ కార్యదర్శిగా బి.ఉమాశంకర్, సంయుక్త కార్యదర్శులుగా బి.సూర్యనారాయణ, బి.శ్రీనివాసరావు, భోగరాజు సూర్యలక్ష్మి, టి.మహేశ్వరరావు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే కార్యనిర్వాహక సభ్యులుగా పదిమందిని ఎన్నుకున్నట్లు చెప్పారు.

27న పెండ్యాల సినీ సంగీత విభావరి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కళాపీఠం ప్రతినిధులు

విజయనగరం టౌన్: సుప్రసిద్ధ సినీ సంగీత దర్శకుడు పెండ్యాల నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా ఈ నెల 27న స్థానిక గురజాడ కళాభారతి ఆవరణలో పెండ్యాల సంగీత దర్శకత్వంలోని పాటలతో 'పెండ్యాల సినీ సంగీత విభావరి' ని నిర్వహించనున్నట్లు ఘంటసాల స్మారక కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.బీష్మారావు తెలిపారు. ఈ మేరకు కళాపీఠం ఆవరణలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెండ్యాల అల్లుడు, సినీ దర్శకుడు ఎస్‌బీ చక్రవర్తి (హైదరాబాద్) హాజరవుతారన్నారు. సాహితీప్రియులు, సంగీతాభిమానులందరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దవళ సర్వేశ్వరరావు, వైవీవీ సత్యనారాయణ, బుచ్చిబాబు, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

- గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి వెన్నేటి శ్రీసూర్యనారాయణమూర్తి



సూర్యనారాయణమూర్తిని సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయనగరం మున్సిపాలిటీ: గ్రంథాలయాలు విజ్ఞానకేంద్రాలని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి వెన్నేటి శ్రీసూర్యనారాయణమూర్తి అన్నారు. పాతూరి నాగభూషణం జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయం పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యమ త్రిమూర్తులుగా వెలుగొందిన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు, పాతూరి నాగభూషణంలు నేతితరానికి స్ఫూర్తిప్రదాతలని కొనియాడారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సూర్యనారాయణమూర్తిని సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రొంగలి పోతన్న, పట్టణ శాఖ అధ్యక్షుడు గురుప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ శాఖ ఉపాధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, కె.విమలారాణి, గోటేటి హిమబిందు, దేవరశెట్టి శ్రీరామమూర్తి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పందుల సంచారంతో ఇక్కట్లు

విజయనగరం పూల్‌బాగ్: పట్టణంలోని నాలుగోవార్డు పరిధిలోని పూల్‌బాగ్‌కాలనీ, మంగళవీధి కాలనీల్లో పందుల సంచారం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మంగళవీధిలో పందుల స్వైర విహారం

నిరుపేదలకు ఉచిత వైద్యం

- డాక్టర్ అక్కెన శ్రీరామ్మూర్తి



కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

విజయనగరం ఫోర్ట్: నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామని డాక్టర్ అక్కెన శ్రీరామ్మూర్తి అన్నారు. ఆదివారం స్థానిక సాయి ఆస్పత్రిలో ఉచిత శస్త్ర చికిత్సల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సాయి బోధనల ప్రకారం ప్రేమ, సేవ ఆశయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. లేపరోస్కోపిక్ సర్జరీతో పాటు, ఎముకలు, కీళ్ల సమస్యలు, వివిధ శారీరక సమస్యలకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పీవీఎస్ కుమార్, స్వామి వివేకానంద ఆదర్శ నిర్మాణ్ సంస్థ అధ్యక్షుడు పీవీ పద్మనాభం , ఎం.సుభద్ర, కేపీ ఈశ్వర్, ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

జీవామృతంతో పంటలకు మేలు

● తక్కువ ఖర్చుతోనే తయారీ



జీవామృతాన్ని తయారు చేస్తున్న రైతులు

విజయనగరం ఫోర్ట్:

ప్రస్తుతం ఎరువుల ధరలు మార్కెట్‌లో మండిపోతున్నాయి. వాటిని కొనుగోలు చేసేందుకు కూడా సవాలక్ష నిబంధనలు రైతన్నను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రూ.1000 నుంచి రూ.1500 వరకు పెడితే తప్ప రసాయన ఎరువుల బస్తా దొరకని పరిస్థితి నెలకొంది. నేటి కాలంలో ఎరువుల ఖర్చు బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో తక్కువ ఖర్చుతో మంచి పోషక విలువలు కలిగిన జీవామృతం ఎరువును తయారు చేసుకోవడం గురించి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు భాషా వివరించారు. ఈ సేంద్రీయ ఎరువును వాడితే మంచి దిగుబడులు వస్తాయని, ఖర్చు తక్కువని పేర్కొన్నారు. జీవామృతాన్ని కేవలం 10 రోజుల్లోనే రైతులే నేరుగా తయారు చేసుకోవచ్చు. అర ఎకరం పొలానికి 500 లీటర్ల పరిమాణం కలిగిన ప్లాస్టిక్ డ్రమ్ము అవసరం ఉంటుందని, తక్కువ పొలం అయితే చిన్న సైజు డ్రమ్మునే వాడొచ్చని ఆయన వివరించారు.

తయారీ..

100 కిలోల ఆవు పేడ, 100 లీటర్ల గోమూత్రం, 200 లీటర్ల నీటిలో బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమానికి 500 గ్రాముల ముక్కలు చేసిన బెల్లం కలిపి తర్వాత డ్రమ్మును సీలు చేసి 10 రోజుల పాటు మురగనివ్వాలి. 10 రోజుల తర్వాత ఈ మిశ్రమానికి 20 రెట్ల నీరు కలుపుకుని అర ఎకరం తడి పొలంలో చల్లుకోవాలి. నీరు పెట్టే కాలువల్లో కలిపి అర ఎకరం పొలం మొత్తం సమానంగా తడిచేలా పారించవచ్చు. పండ్ల చెట్టుకు సమీపంలో పైకి తేలి కనబడే వ్రేళ్ల చుట్టూ అడుగున్నర అంగుళం లోతు, ఒక అంగుళం వెడల్పుతో త్రవ్వి అందులో 3, 4 లీటర్ల మిశ్రమాన్ని వేసి మట్టితో కప్పవలెను.

అమృత పానీ..

ఇది కూడ ద్రవరూపంలో రైతులు అప్పటికప్పుడు తయారు చేసుకోగలిగే అమృత తుల్యమైన సేంద్రీయ ఎరువు. ఒక ఎకరం విస్తీర్ణంలో సరిపోయే ఎరువు కోసం 10 కిలోల తాజా ఆవు పేడ, అర కిలో తేనె బాగా కలిసేలాగా కలుపుకోవాలి. దానికి పావు కిలో దేశీ ఆవు నెయ్యి వేగంగా కలపాలి. ఇలా తయారైన మిశ్రమాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి, పంట వేసే మందు తడిపొలంలో పిచికారీ చేయాలి.

ఫిల్టర్ మడ్డీ..

పంచదార కర్మాగారం నుంచి వ్యర్థంగా వెలువడే ఫిల్టర్ మడ్డిని కూడ సేంద్రీయ ఎరువుగా పొలాలకు వాడుకోవచ్చు. దీనిలో 60 శాతం పైగా పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా భాస్వరం 0.64 శాతం ఉంటుంది. అయితే ఫ్యాక్టరీ నుంచి వెలువడిన వెంటనే పొలాలకు వేయకుండా సుమారు నెల రోజులు ఆరనిచ్చి, మాగనిచ్చి పొలంలో వేసుకుని కలియదున్నాలి. ఫిల్టర్ మడ్డిని డిస్టెలరీ వ్యర్థ జలంతో కలిపి, సుమారు 60 నుంచి 80 రోజులు మాగనిచ్చి జీవ, అభివృద్ధి చేయబడిన ఫిల్టర్ మడ్డిగా తయారు చేసుకోవచ్చు. దీనిలో 0.90 శాతం నత్రజని, 1.23 శాతం భాస్వరం, 1.85 శాతం పొటాషియం, 7.6 శాతం కాల్షియం, 1.6 శాతం గంధకం, 0.85 శాతం మెగ్నీషియం, సూక్ష్మపోషకాలు, ట్రైకోడెర్మా శిలీంధ్రాలు ఉంటాయి.

నిలకడగా తోటపల్లి నీటి ప్రవాహం

గరుగుబిల్లి(కురుపాం):



తోటపల్లి ప్రాజెక్టు వద్ద నీటి పరిస్థితి

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తోటపల్లి వద్ద నాగావళి నీటి ప్రవాహం నిలకడగా ఉంది. ఆదివారం ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహం 103.09 లెవల్ ఉంది. నది పైభాగం నుంచి ప్రాజెక్టులోకి 4,500 క్యూసెక్కుల నీరు వస్తుంది. అధికారులు రెండు గేట్లు ఎత్తివేసి 2,120 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడిచిపెడుతున్నారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 600 క్యూసెక్కులు, పాత ఎడమ, కుడి కాలువల ద్దారా 460 క్యూసెక్కుల సాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 2.5 టీఎంసీలకు గానూ 1.9 టీఎంసీలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఒడిశాలో వర్షాలు కురిసినట్లు సమాచారం ఉందని, వరద తీవ్రతను బట్టి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేస్తామని ప్రాజెక్టు డీఈ ఎస్.పాండు, ఏఈ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం రేపు

విజయనగరం మున్సిపాలిటీ:

ఏటా అండర్-14, అండర్-17 విభాగాల్లో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించే క్రీడా పోటీలకు సంబంధించి ఈ నెల 22న జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు డీఈఓ ఎస్.అరుణకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ ఆవరణలో గల ఆడిటోరియంలో నిర్వహించే సమావేశంలో 2017-18 విద్యా సంవత్సరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్ల ఎంపిక తేదీలను ఖరారు చేస్తామని పేర్కొన్నారు. సమావేశానికి అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కేజీబీల కింద నడుస్తున్న విద్యా సంస్థల వ్యాయామ ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

కేళీలను తొలగించాలి

విజయనగరం ఫోర్ట్:

వరి పంటలో కేళీలు ఉంటే దిగుబడి తగ్గుతుంది. పంట వేసిన నుంచి వివిధ దశల్లో వేర్వేరు సమయాల్లో కేళీలను తొలగించకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు నాగభూషణరావు తెలిపారు.

నాణ్యత లేని విత్తనాల వల్లే కేళీలు..

నాణ్యత లేని విత్తనాలు వల్లే కేళీలు ఏర్పడి వరి పంటకు నష్టం కల్గిస్తున్నాయి. విత్తనాలను ఎంపిక చేసుకునే సమయంలో సరైన పద్ధతులను అవలంభించకపోవడం, ఆలస్యంగా నారు పోస్తూ దొరికిన విత్తనాలను తొందరగా చల్లడం వల్ల కేళీలు వస్తాయి. కేళీల వల్ల రెండు నుంచి ఐదు శాతం వరకు దిగుబడి తగ్గుతుంది. రైతులు సొంతంగా కట్టే విత్తనాల కంటే దుకాణాల్లో కొనుగోలు చేసిన విత్తనాల వల్లే కేళీలు ఎక్కువగా వస్తున్నట్లు పేర్కొన్నారు.

గుర్తింపు ఇలా..

వరి సాగులో మొక్కల పెరుగుదలకు ఎత్తు, ఆకుల రంగు, కాండం పరిమాణం, ఆకుల అమరికలో మొక్కల మధ్య ఉన్న తేడాలను బట్టి గుర్తించవచ్చు. కేళీలను సరైన సమయంలో గుర్తించకుంటే పూత సమయంలో కూడా గుర్తించవచ్చు. పై రెండు దశల్లో గుర్తించకుంటే గింజ పరిమాణం బట్టి కూడా గుర్తించవచ్చు.



సాగులో ఉన్న వరి పంట

‘ఉపాధి’లో గందరగోళం


ఉపాధి పనుల్లో వేతనదారులు

- వేతనాల చెల్లింపులో...
- జిల్లాకు చెల్లించాల్సి మొత్తం బకాయి రూ.45కోట్లు
- ఏడాదిగా జిల్లాలో అందని వేతనదారులు 20,249
- బ్యాంకుల్లో చెల్లింపుతో వేతనదారుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ఉపాధి వేతనదారులకు వేతనం పొందే క్రమంలో అవస్థలు తప్పడం లేదు. నెలల తరబడి రూ.వేల వేతనం అందక ఇబ్బందులు పడుతున్నారు. పోస్టాఫీసుల్లో సక్రమంగా అందే వేతనాలు బ్యాంకు ఖాతాలకు జమ చేయడం మొదలెట్టిన తరువాత వీరికి కష్టాలు మొదలయ్యాయి. అసలు వేతనం వేస్తున్నారో...లేదో...కూడా తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది.

లక్కవరపుకోట(ఎస్.కోట): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేతనదారులకు ప్రభుత్వం అందజేసే వేతనం చెల్లింపుల్లో గందరగోళం నెలకొంది. గతంలో వారానికి సంబంధించిన వేతనం ఎంత గిట్టుబాటు అవుతుందో చెబుతూ ఉపాధి క్షేత్ర సహాయకులు స్లిప్పులను వేతనదారులకు అందజేసేవారు. ఆ స్లిప్పులను తీసుకొని పోస్టాఫీసులకు వెళ్తే వేతనం చెల్లించేవారు. ఇప్పుడు ఉపాధి కూలీలకు సంబంధించిన వేతనం బ్యాంకుల్లో వేతనదారుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తున్నారు. దీంతో వారానికి ఎంత గిట్టుబాటు అవుతుందో...జమైందో వేతనదారులకు తెలియని అగమ్య పరిస్థితి నెలకొంది. అసలు బ్యాంకు ఖాతాల్లో వేతనం జమైందో...లేదో తెలుసుకోడానికి పనులు మానుకొని బ్యాంకుల చుట్టూ వేతనదారులు తిరగాల్సిన పరిస్థితి. దీంతో వేతనదారులు తికమక పడుతున్నారు.

జిల్లాలో బకాయి రూ.45కోట్లు

జిల్లాలో 5,04,674 జాబ్ కార్డులను అధికారులు జారీ చేశారు. ఇందులో 3,36,966 కుటుంబాలకు చెందిన రోజుకు సరాసరిగా 5,42,926 మంది ఉపాధి వేతనదారులు పని చేస్తున్నారు. వీరికి సంబంధించి ఈ ఏడాది జూన్–1 నుంచి నేటికీ వేతనాలు అందలేదు. జిల్లాలో రూ.45కోట్ల 25లక్షల 79వేల 296 చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. కష్టపడి పని చేసినా మూడు నెలలుగా వేతనం ప్రభుత్వం చెల్లించకపోతే ఏం తిని బతకాలని ప్రశ్నిస్తున్నారు. మరో వైపు గత ఏడాది ఏప్రిల్ 1నుంచి నేటి వరకు 20,249 మంది వేతనదారులకు సంబంధించిన వేతనాలు చెల్లింపులు నిలిచిపోయాయి. వీరికి సుమారుగా రూ.6 కోట్లు చెల్లించాల్సి వుంది. కాగా వీరి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ఆధార్ నెంబర్ లింక్ కాకపోవడంతో వేతనాలు తమ ఖాతాల్లోకి జమ కావడం లేదని ఉపాధి హామీ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం కుంటిసాకులు చెబుతూ వేతనాలు చెల్లింపులో జాప్యం చేస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.

అవస్థలు పడుతున్నాం..



వారం పని చేస్తే వేతనం బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నాం అంటున్నారు. తీరా పని మానుకొని బ్యాంకుకు వెళ్తే ఇంకా మీ ఖాతాలోకి సొమ్ము జమ కాలేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. వేతనాన్ని విత్‌డ్రా చేసేందుకు పలుమార్లు బ్యాంకులకు వెళ్తేగాని అందడం లేదు. ఈ చెల్లింపులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

–వై.మహేశ్వరి, వేతనదారు, కోనమసివానిపాలెం, ఎల్.కోట

ఏడాదిగా చెల్లింపులు లేవు..

నేను గత సంవత్సరం నుంచి ఉపాధి పనికి సంబంధించిన వేతనం అందలేదు. బ్యాంకుకు పలు మార్లు వెళ్లినా ఇంకా మీ ఖాతాలో డబ్బులు పడలేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

–జి.లక్ష్మి, వేతనదారు, శ్రీరాంపురం, ఎల్.కోట

పాత పద్ధతిలో చెల్లించాలి...



గతంలో మాదిరిగా వేతనాలు పోస్టాఫీసుల్లో చెల్లించాలి. బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం వల్ల కూలీలు తమ పనులు మానుకొని రోజులు తరబడి బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వుంది. ఇప్పటికైనా అధికారులు పద్ధతి మార్చుకోవాలి.

–గాడి అప్పారావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు

రాముడి సేవలో హైకోర్టు జడ్జి


ఆశీర్వచనాన్ని అందుకుంటున్న హైకోర్టు జడ్జి రజనీ

నెల్లిమర్ల రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంలో హైకోర్టు సిటింగ్ జడ్జి టి.రజనీ ఆదివారం ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా ఆలయ అర్చకులు సాయిరామాచార్యులు, నరిసింహాచార్యులు పూర్ణకుంభంతో ఆమెకు శాస్త్రోక్తంగా ఆహ్వానం పలికారు. అనంతరం శ్రీరాముడి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేపట్టారు. వేదపండితులు వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనాన్ని అందించి రామక్షేత్రం యొక్క విశిష్ట చరిత్రను ఆమెకు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట జిల్లా జడ్జి ఎన్. గిరిధర్, మొబైల్ జడ్జి శేషమ్మ, శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి ఆలయ ఈఓ రమణమూర్తి ఉన్నారు.

భార్యను హింసించిన భర్తను శిక్షించాలి : ఐద్వా


సునీతను పరామర్శిస్తున్న ఐద్వా ప్రతినిధులు

విజయనగరం పూల్‌బాగ్: భార్యని హింసించిన భర్త వెంకటేష్‌ని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పి రమణమ్మ , పట్టణ నాయకులు పుణ్యవతి డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్ భార్య సునీతను ఐద్వా నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 వెంకటేష్, అతని అక్క అత్యంత దారుణంగా సునీతపై దాడి చేసి పొట్టపై తన్నారని పేర్కొన్నారు. ఊపిరాడని స్థితిలో జిల్లా కేంద్రాసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుంటున్న ఆమెను చంపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అదనపు కట్నం కోసం వేధించి హింసించిన వారిపై గృహహింస కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు.

1న మిలియన్ మార్చ్


సీపీఎస్ వ్యతిరేక ఆడియో సీడీలను విడుదల చేసిన సీపీఎస్ఈఏ జిల్లా కమిటీ సభ్యులు

విజయనగరం అర్బన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలనే ప్రధాన డిమాండ్‌తో వచ్చే నెల 1వ తేదీన విజయవాడలో లక్ష మందితో చేపడుతున్న మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీసీపీఎస్ఈఏ) జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. సంఘం జిల్లా, మండల కార్యవర్గ సభ్యులతో స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. తొలుత సీపీఎస్ డిమాండ్‌ల సాధన ఉద్యమ గీతాల సీడీని విడుదల చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిన ఉద్యమ షెడ్యూల్ ప్రకారం ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టి ఐక్యతను చాటుకున్నామని పేర్కొన్నారు. వీటి ఫలితంగా ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ వంటి డిమాండ్‌లను సాధించుకున్నామని తెలిపారు. మిలియన్ మార్చ్‌పై అవగాహన కలిగించేందుకు సీపీఎస్ వ్యతిరేక గీతాలను క్షేత్ర స్థాయిలో ప్రసారం చేయాలని కోరారు. జిల్లాలో అన్ని మండల కేంద్రాలలోనూ రిక్షాలతో ప్రీ రికార్డెడ్ ఆడియోతో ఉద్యోగులలోను సమాజంలోను కొత్త పెన్షను తాలుకా నష్టాలను తెలియజేస్తూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని ప్రచారం చేయాలని సూచించారు. ఇందుకోసం మండల పరిధిలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని మిలియన్ మార్చ్‌లో పాల్గొనేలా ఆహ్వానించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గంట శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.భానుమూర్తి, ఆర్థిక కార్యదర్శి సీహెచ్ సూర్యారావు, మిగిలిన జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌లకే అచ్ఛేదిన్ : సీపీఎం


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని

విజయనగరం పూల్‌బాగ్:

రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో నరేంద్ర మోడీ మూడున్నరేళ్ల కాలంలో కార్పొరేట్లకు అచ్ఛేదిన్‌గా, ప్రజలకు చచ్చేదిన్‌గా పాలన ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ విమర్శించారు. ఎల్‌బీజీ భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆదివారం మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ సీపీఎం కేంద్ర కమిటీ ఆగస్టు 15 నుంచి 30 వరకూ నిరసనలు తెలియజేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చిందన్నారు. జిల్లాలోని 34 మండలాల్లో, మండల కేంద్రం, గ్రామ స్థాయి వరకూ ప్రచారం చేసి ప్రజల్ని ఆందోళనలో భాగస్వామ్యులు చేస్తున్నట్టు చెప్పారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీలు ప్రజలను మోసగించాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడ్డారన్నారు. ఫలితంగా 2014 నుంచి నేటి వరకూ సంవత్సరానికి సరాసరి 1300 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. గిట్టుబాటు ధర లేదన్నారు. మహిళలకు చట్టసభల్లో సమానత్వ సాధనకు రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఇంత వరకూ వాటి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఆ మాటే మరచిపోయారని విమర్శించారు. ఆయన వెంట సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు ఉన్నారు.


మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న పాల్తేరు కుమ్మర్లు

మా మంచి మట్టి గణపయ్య

వినాయక చవితి.. అందరి పండగ. వీధివీధినా విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుతారు. చిన్నారులు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొంటారు. అయితే... పూజించే విగ్రహాల విషయంలో కాస్త జాగ్రత్తలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ఆకర్షణీయమైన, రసాయనిక రంగులు పూసిన విగ్రహాల జోలికి వెళ్లొద్దంటున్నారు. మట్టి వినాయక విగ్రహాలనే పూజించి పర్యావరణానికి మేలు చేయాలని కోరుతున్నారు.

- మట్టి విగ్రహాలనే పూజించాలంటున్న పర్యావరణ ప్రేమికులు
- విరివిగా అవగాహన సదస్సులు
- ఆకర్షణీయంగా రంగులు పూసిన బొమ్మలజోలికి పోవద్దని యువతకు పిలుపు
- మట్టి విగ్రహాల తయారీలో నిమగ్నమైన కుమ్మర్లు, కళాకారులు



మట్టి విగ్రహాలే మేలు

మట్టితో తయారు చేస్తున్న దేవుడు బొమ్మలు వాతావరణ కాలుష్యానికి, మానవ మనుగడకు చాలమంచివి. ప్రభుత్వం కూడా మట్టిబొమ్మలనే వినియోగించాలని చెబుతున్నా మార్కెట్లో పౌడర్‌తో చేసిన బొమ్మలకే మొగ్గుచూపుతుండడం విచారకరం.

–కానూరు వీరన్న, మట్టివిగ్రహకళాకారుడు, పాల్తేరు

డిమాండ్ తగ్గింది..



ప్రస్తుతం మార్కెట్లో మట్టి బొమ్మలకు డిమాండుతగ్గింది.ఎక్కువమంది ప్లాస్ట్ ఆఫ్ పారిస్‌తో చేసిన బొమ్మలకే మొగ్గుచూపుతున్నారు. గతంలో వచ్చిన మాదిరిగా ఆదాయం రావడం లేదు.అయినా చేతివృత్తిని మానుకోలేక పోతున్నాం. **–అమలాపురం రామారావు,** మట్టివిగ్రహాల తయారీదారు, పాల్తేరు

మట్టినే నమ్ముకున్నాం..



చదువుకోకపోవడంతో మట్టి విగ్రహాల తయారీనే వృత్తిగా మార్చుకున్నాం. ఒకప్పుడు మంచి ఆదాయం వచ్చేది. మట్టి విగ్రహాలను పూజించడంతో సమాజానికి మేలు జరిగేది. ఇప్పుడు యువత అంతా ఆకర్షణీయమైన రంగుల బొమ్మల కోసం పాకులాడుతున్నారు. కాలుష్యానికి హాని తలపెడుతున్నారు.

–చింతల సత్యనారాయణ, మట్టి విగ్రహ కళాకారుడు, పాల్తేరు

బాడంగి/సీతానగరం: కుమ్మర్లు, పలువురు కళాకారులు జిల్లాలో విరివిగా మట్టివిగ్రహాలను తయారు చేస్తున్నారు. ఈ బొమ్మలు త్వరగా మట్టిలో కలిసిపోతాయి. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగదు. ఎన్ని విగ్రహాలు పూజించినా మానవాళికి హానిజరగదు. రసాయనికి రంగులు అద్దిన బొమ్మలతో జలం కలుషితమవుతుంది. ఆ జలంలో స్నానం చేసిన వారికి చర్మవ్యాధులు సోకుతాయి. ఆ నీటిని తాగిన పశువులు వ్యాధుల బారిన పడతాయి. కొన్నిసార్లు ప్రాణహాని తప్పదు. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని, పర్యావరణానికి మేలు చేయాలని పర్యావరణ ప్రేమికులు పిలుపునిస్తున్నారు. కుమ్మర్లు, కళాకారుల చేతిలో తయారైన అందమైన బొమ్మలను కొనుగోలుచేసి వినాయక ఉత్సవాలను వేడుకగా జరుపుకోవాలని పిలుపునిస్తున్నారు.

మట్టివిగ్రహాల తయారీలో కుమ్మర్లు..

బాడంగి మండలం పాల్తేరు, సీతానగరం మండల కేంద్రంలోని కుమ్మర్లు మట్టి విగ్రహాలను విరివిగా తయారు చేస్తున్నారు. అందమైన ఆకృతుల్లో విగ్రహాలను రూపొందిస్తున్నారు. బొబ్బిలి సమీపంలోని మల్లంపేట నుంచి మట్టిని తెప్పించుకొని బొమ్మలు చేస్తున్నారు. కావాల్సిన వారు సంప్రదిస్తే తక్కువ ధరకే మట్టివిగ్రహాలు లభ్యమవుతాయి.


సీతానగరం: మట్టివిగ్రహాలకు తుదిమెరుగులు అద్దుతున్న సీహెచ్ త్రినాథ్


సంస్థ సభ్యులకు విగ్రహాలను అందజేస్తున్న దాత మధుసూధనరావు, తదితరులు

మట్టి విగ్రహాలనే పూజిద్దాం..

విజయనగరం టౌన్: ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అమ్మానాన్న స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తిరుపతిరావు పిలుపునిచ్చారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఆవరణలో ఆదివారం వెయ్యి విగ్రహాలను పంపిణీకి సిద్ధం చేశారు. పెద్ద, చిన్న సైజుల్లో ఉన్న విగ్రహాలను వేర్వేరుగా చేసి భక్తులకు ఉచితంగా అందజేస్తామన్నారు. దీనికి విజయ బ్యాంకు ఉద్యోగి పారపూడి మధుసూధనరావు దాతగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ నెల 22న మంగళవారం ఉదయం 7 గంటల నుంచి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీవీ నరసింహాచార్యులు, కృష్ణారావు, చెల్లాయమ్మ, ఉమామహేశ్వరరావు, భక్త మండలి సభ్యులు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు
థామ

విజయనగరం మున్సిపాలిటీ: క్రీడాభి
నాలుగు సీజన్‌లలో ఉర్రూతలూగించి..
లో వీక్షకుల ఆదరణ చూరగొంటున్న
జట్టులో నెల్లిమర్ల మండలం థామస్‌పే
చోటు దక్కింది. అంతర్జాతీయ స్థా
కోర్టులో గ్రామానికి చెందిన పాండ్రం
ప్రసాద్ కూత పెట్టేందుకు సిద్ధమయ్యా
నగరం సత్తాను చూపేందుకు ఉతా
న్నాడు. ప్రో కబడ్డీ సీజన్–1లో చాంపి
దక్కించుకున్న మన తెలుగు టైటాన్స్
ఒక్క తెలుగోడికి స్థానం దక్కడం గమన

ఒకే ఒక్కడు..

ఇప్పటికీ వరకు తెలుగు టైటాన్స్ జట
తెలుగు క్రీడాకారుడు లేడు. గత నాల
లో ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన
లు ఈ లీగ్ చాంపియన్‌షిప్‌లో
టైటాన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహి
న్నారు. ఆ లోటును జ్యోతివరప్రసా
తీర్చాడు. రెండు తెలుగు రాష్ట్రాల
ఖ్యాతిని నిలబెట్టాడు. మొత్తం 18
మంది జట్టు సభ్యుల్లో రైట్ కవర్
డిఫెండర్‌గా స్థానం దక్కించుకు
న్నాడు.

పేదింట అంతర్జాతీయ గుర్తిం

జ్యోతి వరప్రసాద్‌ది నిరుపేద కుటు
తల్లిదండ్రులు కోటేశ్వరరావు, లలిత
వ్యాపారం చేసుకుంటూ జీవిస్తుంటార
రరావు ఫుట్‌బాల్ క్రీడాకారుడు కావడ
సమీపంలోని మైదానంలో కోచ్,
వ్యాయామ అధ్యాపకుడు బొమ్మన రా
ణ ఇప్పించాడు. రాష్ట్ర, జాతీయ స్థాయి
కబడ్డీ రూపంలో వరించిన అదృష్టం

సకల కళల సమ

విజయనగరం టౌన్: సకల కళల సమ
హారం హరికథ అని మిమిక్రీ, మూ
ఆర్టిస్టు శివారెడ్డి, యాంకర్ శిల్పా చక్ర
ర్తిలు పేర్కొన్నారు. విశాఖలో ఓ కార్యక్రమా
నికి వచ్చిన వీరు మూవీ ఆర్టిస్టు కల్యా
అభ్యర్థన మేరకు విజయనగరంలోని ఆది
ట్ల 153వ జయంతి మహోత్సవా
ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యార
ఈ సందర్భంగా 'సాక్షి'తో కాసేపు ము
డించారు. ఆదిభట్ల నారాయణదాసు ఉ
వాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున
మన్నారు. ఉత్సవాల నిర్వాహకుల ప్రోత
హం ఎనలేనిదన్నారు. హరికథ సకల కళ
సమాహారం, ఎన్నో మంచి, ఆసక్తికరమై
విషయాలను విశ్లేషించి చెప్పడం అత్యద
తమని పేర్కొన్నారు. ప్రభుత్వం పూర్తి
యిలో సహకారం అందించినప్పు
కళాకారులకు, కళలకు ఆదరణ ఉంటుం

• ప్రో కబడ్డీ సీజన్-5 చాంపియన్‌షిప్‌కు ఎంపికైన పొంద్రంకి జ్యోతివరప్రసాద్ • తెలుగు టైటాన్స్‌లో జట్టులో ఒకే ఒక్క తెలుగు క్రీడాకారునిగా గుర్తింపు
• పేద కుటుంబం క్రీడాకారుని కష్టానికి దక్కిన ఫలితం • ఆనందంలో కుటుంబ సభ్యులు, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు

...టైటాన్స్ జట్టుకు ...న్‌స్‌పేట కుర్రోడు

...మానులను . 5వ సీజన్ ప్రో కబడ్డీ ...ట కుర్రోడికి ...యి కబడ్డీ ...కి జ్యోతివర ...డు. విజయ ...స్నహపడుతు ...యన్‌షిప్‌ను ...జట్టులో ఒకే ...ర్వం.

...ట్టులో ఒక్క ...గు సీజన్ ...క్రీడాకారు ...తెలుగు ...స్తు ...ద్



తెలుగు టైటాన్స్ జట్టు సభ్యులతో

గల్లీ నుంచి ముంబాయికి ఇలా....

అండర్–19 స్కూల్ గేమ్స్ జాతీయ పోటీలతో పాటు, అంతర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రసాద్ క్రీడా ప్రస్థానం చాలా వేగంగా సాగిపోయింది. ప్రో కబడ్డీ చాంపియన్ షిప్ గత నాలుగు సీజన్‌లలో కేవలం 8 జట్లతోనే నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న 5వ సీజన్‌లో అదనంగా మరో నాలుగు జట్లకు అవకాశం కల్పించారు. దీంతో 12 జట్లు లీగ్‌లో చాంపియన్ షిప్‌ను దక్కించుకునేందుకు హోరా.. హోరీగా.. తలపడుతున్నాయి. పోటీల నిర్వాహకులు జట్ల సంఖ్యను పెంచడంతో జ్యోతివరప్రసాద్‌కు అదృష్టం వరించింది. పెరిగిన జట్లలో ప్రతిభ గల 20 సంవత్సరాల లోపు క్రీడాకారులకు స్థానం కల్పించాలని నిర్వాహకులు నిర్ణయించగా.. ఆ దిశగా దేశంలోని పలు ముఖ్య పట్టణాల్లో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి విశాఖపట్నం పోర్టు స్టేడియంలో నిర్వహించిన ఎంపికల్లో పాల్గొన్న జ్యోతివరప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో నిర్వహించే 10 రోజుల శిక్షణకు ఎంపికైన 12 మంది క్రీడాకారుల్లో స్థానం దక్కించుకున్నాడు. ఇలా దేశ వ్యాప్తంగా 120 మంది క్రీడాకారులు ఆ వేదికలో శిక్షణ పొందగా... వారికి దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో మరో 40 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఇలా ఎంపిక చేసిన 120 మందిలో 50 మంది క్రీడాకారులకు నూతన జట్లలో అవకాశం కల్పించగా.. ప్రో కబడ్డీ క్రీడాకారుల వేలంలో తెలుగు టైటాన్స్ జట్టు ఏడాదికి రూ.5 లక్షలు చొప్పు చెల్లించేందుకు రెండేళ్ల లీజుకు జ్యోతి వరప్రసాద్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

ప్రసాద్ ఎంపికలో వీరి పాత్ర కీలకం..

వరప్రసాద్ ప్రోకబడ్డీ లీగ్ చాంపియన్ షిప్‌లో తెలుగు టైటాన్స్ జట్టు ఎంపిక కావడంలో జిల్లాకు చెందిన ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇజ్జపురెడ్డి ప్రసాద్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వీరలంకయ్య, వ్యక్తిగత కోచ్, నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు బొమ్మన రామారావు క్రియాశీలక పాత్ర పోషించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఏఎన్ఎం కమలనాభరావు ప్రోత్సాహం అందించారు.

...ంపు..

...ంబం. ...లు చేపల ... తండ్రి కోటేశ్వ...ంతో అదే ఆసక్తితో గ్రామానికి ... నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ...మారావు వద్ద కుమారుడికి కబడ్డీ క్రీడలో శిక్ష...ల్లో ఆడిన మ్యాచ్‌లు తక్కువే అయినా ప్రో అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది.

వెల్లివిరిసిన ఆనందం..

ఆ రోజు ప్రో కబడ్డీ చాంపియన్‌షిప్ సీజన్–5 మొదటి మ్యాచ్ ప్రారంభమవుతోంది. అందరిలానే పొంద్రంకి జ్యోతివరప్రసాద్ కూడా టీవీ చూస్తున్నాడు. ఇంతలో తన వ్యక్తిగత కోచ్ బొమ్మన రామారావు నుంచి ఫోన్ వచ్చింది. వరప్రసాద్ తెలుగు టైటాన్ జట్టుకు ఎంపికైనట్టు చెప్పడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. తక్షణమే బయలుదేరి హైదరాబాద్‌లో ఉన్న జట్టులో చేరాలని కోచ్ చెప్పడంతో ప్రసాద్ సంతోషానికి అవధులు లేవు.



ప్రాక్టీస్‌లో లే పంగా అంటూ..

అవకాశం వస్తుందనుకోలేదు..

ప్రో కబడ్డీకి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది. ఇంత మంచి అవకాశం వస్తుందనుకోలేదు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ప్రసాదరావు, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వీరలంకయ్య, కోచ్ బొమ్మన రామారావు, జిల్లా కార్యదర్శి కమలనాభరావులకు కృతజ్ఞతలు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో ఆడే అవకాశం లభించడం గర్వంగా ఉంది. తెలుగు టైటాన్స్ పేరిటపై ఉన్న జట్టులో తెలుగు వాడిగా గుర్తింపు లభించింది. ఇప్పటి వరకు సీజన్–5లో మా జట్టు 9 మ్యాచ్‌లు ఆడింది. ఒక్క సారి అవకాశం రాలేదు. మరో 11 మ్యాచ్‌లు ఆడనుంది. తప్పనిసరిగా అవకాశం వస్తుంది. మంచి పేరు తెచ్చుకుంటా.

– పొంద్రంకి జ్యోతివరప్రసాద్, కబడ్డీ క్రీడాకారుడు, తెలుగు టైటాన్స్ జట్టు రైట్ కవర్ డిఫెండర్

అభినందిస్తున్నా..

కబడ్డీ అంటే గుర్తుకు వచ్చేది వై.భగవాన్ దాసు. అలాంటి మహానుభావుడు శిష్యుడు ఇజ్జపురెడ్డి ప్రసాదరావు భారతదేశంలో కబడ్డీలో మొట్టమొదటి ద్రోణాచార్య అవార్డు సాధించారు. నెల్లిమర్లకు చెందిన ప్రసాద్ ఎంపికలో ఆయన పాత్ర కీలకం. ప్రస్తుతం ప్రో కబడ్డీ లీగ్ పోటీలు ఆర్గనైజింగ్ కమిటీలో ముఖ్య భూమికి పోషిస్తున్న ప్రసాదరావును జిల్లా తరఫున అభినందిస్తున్నా.

– అప్పసాని రంగారావు దొర, చైర్మన్ జిల్లా కబడ్డీ సంఘం

గర్వంగా ఉంది

జ్యోతి వరప్రసాద్ తెలుగు టైటాన్స్ జట్టుకు ఎంపిక కావడం గర్వంగాఉంది. ప్రో కబడ్డీ ఆర్గనైజింగ్ కమిటీ నుంచి నాకు ఫోన్ చేసి ప్రసాద్ ఎంపికైనట్టు చెప్పారు. నేను జిల్లా కార్యదర్శిగా ఉన్న సమయంలో జిల్లా క్రీడాకారునికి మంచి గుర్తింపు రావడం శుభదాయకం.

–ఏ.ఎం.ఎన్ కమలనాభరావు, జిల్లాకబడ్డీ సంఘం కార్యదర్శి

సంతోషంగా ఉంది..

గతంలో నా వద్ద శిక్షణ పొందిన పైడి కోటేశ్వరరావు ఇండియా కబడ్డీ జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికై రెండు ఇండియా సార్లు శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నాడు. కొద్దిపాటిలో ఇండియా జట్టులో స్థానం కోల్పోయాడు. నేను ఉద్యోగ విరమణ పొందేలోపు అలాంటి అవకాశం మరో క్రీడాకారునికి వస్తుందో.. రాదోనని మదనపడ్డాను. జ్యోతి వరప్రసాద్ తెలుగు టైటాన్స్ జట్టుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. నా క్రీడా శిక్షణలో ఇదొక మైలురాయి.

–బొమ్మన రామారావు, కోచ్

...యాహారం 'హరికథ'

• మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి, యాంకర్ శిల్పా చక్రవర్తి



శివారెడ్డి, శిల్పా చక్రవర్తి

...న్నారు. కళారంగం ఉన్నతమైన స్థాయికి చేరుకుంటుందన్నారు. అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కుతున్న మేడమీద అబ్బాయి అనే సినిమాలోను, ఎన్.శంకర్ దర్శకత్వంలో సునీల్ హీరోగా చేస్తున్న మూవీలో నటిస్తున్నట్టు వెల్లడించారు. శ్రీధర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న 'చచ్చిందిరా గొర్రె' కామెడీ మూవీలో ఓ పాత్రలో కనిపిస్తానన్నారు. ఇప్పటివరకు వందకు పైగా చిత్రాల్లో నటించానని, 3,800కి పైగా ప్రపంచ వ్యాప్తంగా మిమిక్రీ షోలు ఇచ్చానన్నారు. యాంకర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ హరికథలు విన్నానని, ప్రత్యక్షంగా చూడటం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. నేటితరంతో పాటూ రాబోయే తరానికి హరికథ విలువలు తెలియాలన్నారు. అందుకోసం నిర్వహకులు పడుతున్న శ్రమ ఎనలేనిదన్నారు.

సరదా సరదాగా..



సాలూరులో చిన్నారుల నృత్యహోరు..



కుర్చీ ఆటలో చైర్‌పర్సన్, మహిళలు



యోగా చేస్తోన్న కమిషనర్ ఎం.ఎం.నాయుడు తదితరులు

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే సాలూరు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉండే జాతీయ రహదారి ఆదివారం జనంతో సందడిగా మారింది. హ్యాపీ సండేలో భాగంగా యువతీయువకులు, చిన్నారులు ఆటపాటలతో సరదాగా గడిపారు. కబడ్డీ, ఖోఖో, కుర్చీ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కుర్చీ ఆటలో మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి విజేతగా నిలిచారు. సినీ గీతాలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. విద్యార్థులు, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులకు స్థానిక శ్రీరామ యోగా సెంటర్ గురువు రాజు యోగా శిక్షణ ఇచ్చారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు బహుమతులు అందజేశారు.

–సాలూరు

విజయనగరం | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

సీపీఎస్ రద్దు వరకు పోరాటం ఆగదు

పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ప్రకటన



మాట్లాడుతున్న పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి తవిటినాయుడు

విజయనగరం అర్బన్:

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు పోరాటాలు ఆగవని పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ప్రకటించింది. స్థానిక కస్పా మున్సిపల్ స్కూల్‌లో ఆదివారం జరిగిన జిల్లా సమావేశంలో కమిటీ సభ్యులు ఈ మేరకు పలు తీర్మానాలు చేశారు. కొన్ని నెలలుగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు చేస్తున్న ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, రానున్న రోజుల్లో చేయబోతున్న నిరసన కార్యక్రమాల్లో సంఘం ప్రత్యక్షంగా పాల్గొంటుందని తెలిపారు. వచ్చే నెలలో విజయవాడలో చేపడుతున్న మిలీనియం మార్చ్‌లో అన్ని జిల్లాల నుంచి పీఆర్‌టీయూ ప్రతినిధులు, కార్యకర్తలు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.గోపాల్ పట్నాయిక్, వి.తవిటినాయుడు, రాష్ట్ర కార్యదర్శి డెక్క వెంకటరావు, చంద్రమౌళి, అమరాపు సూర్యనారాయణ, త్రినాద్, రాజగోపాల్, బంకపల్లి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్టాంపు డ్యూటీ నిధులు జమ చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న మామిడి అప్పలనాయుడు

విజయనగరం మున్సిపాలిటీ: పంచాయతీలకు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన ఆదాయం పై సదరు అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమని ఏపీ పంచాయతీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి.అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఛాంబర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీలకు రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీ వాటా నిధులు సకాలంలో జమ చేయడం లేదన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి స్టాంపు డ్యూటీ 1 శాతం నిధులు జిల్లా ట్రెజరీ కార్యాలయం ద్వారా జమ కావాల్సి ఉండగా, పంచాయతీలను మోసం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు అటు ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వక, ఇటు రావాల్సిన నిధులు రాక అభివృద్ధి కుంటు పడుతుందని పేర్కొన్నారు. అత్యవసర సేవలందించడంలో నిధుల కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకుని ప్రతీ నెల స్టాంప్ డ్యూటీ నిధులు పంచాయతీల ఖాతాల్లో జమయ్యేలా చూడాలన్నారు. లేని పక్షంలో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఛాంబర్ సభ్యులు రామేశ్వరరావు, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటే

- రైతుబజార్లలో నిండుకున్న ఉల్లి నిల్వలు
- మళ్లీ ఎప్పుడొస్తాయో తెలియని వైనం



ఉల్లిపాయలు

విజయనగరం గంటస్తంభం:

రైతుబజార్లలో ఉల్లిపాయలు అమ్మకాలు మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. సరిగ్గా 48 గంటలు గడవక ముందే ఉల్లి నిల్వలు నిండుకోవడంతో కొనుగోలు చేసేందుకు వెళ్లే వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ప్రభుత్వం మొక్కుబడిగా ఉల్లి సరఫరా చేయడమే ప్రస్తుత పరిస్థితి కారణం. దీంతో వినియోగదారులు ఎప్పటిలాగే వ్యాపారుల నుంచి ఎక్కువ రేటుకు ఉల్లి కొనుగోలు చేస్తున్నారు.

పక్షం రోజుల వ్యవధిలో పెరిగిన ధర..

బహిరంగా మార్కెట్‌లో ఉల్లిపాయల ధర ఇటీవల కాలం క్రమేపీ పెరుగుతూ వస్తోంది. పక్షం రోజుల వ్యవధిలో రూ.12 ఉన్న ఉల్లి కేజీ ధర రూ.26కు పెరిగింది. దీంతో ఉల్లిపాయలు రాయితీపై వినియోగదారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతుబజార్ల ద్వారా సరుకు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ దీని వల్ల వినియోగదారులకు పెద్దగా ఉపయోగం లేకుండా పోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ధర వత్యాసం తక్కువ..

రైతుబజార్ల ద్వారా జిల్లాలో కేజీ రూ.23కు ఉల్లిపాయలు విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఏదో చేశామని చెప్పుకోడానికి తప్పా ఇది పెద్దగా వినియోగదారులకు మేలు చేయలేదనే చెప్పాలి. అప్పటికి బహిరంగ మార్కెట్‌లో ఉల్లి ధర కేజీ రూ.26 ఉంది. అంటే రూ.3 మిగిలినట్లు లెక్క. సరుకు దళారులు ప్రమేయం లేకుండా నేరుగా రావడం వల్ల ఈ మాత్రం ఇవ్వగలగుతున్నారు. అంతేగానీ ప్రభుత్వం వినియోగదారుల కోసం భారం భరించి రాయితీ ఇచ్చిన పరిస్థితి లేదు. ఈ మిగులు కూడా చెప్పలేని పరిస్థితి. ఒకటి, రెండు ఉల్లిపాయలు కుళ్లిపోతే ఈ మిగులు కూడా ఉండదు. ఎందుకంటే రాయితీ ఉల్లిపాయలు కావున ఎంచకుండా తీసుకెళ్లాలి. అదే బయట కొనుగోలు చేసుకుంటే నచ్చిన ఉల్లిపాయలు కొనుగోలు చేసుకునే వెసులుబాటు కలగుతోంది.

ఆ సరుకు లేదు..

బహిరంగ మార్కెట్‌కు, రైతుబజారు ఉల్లిపాయలకు పెద్దగా తేడా లేదు. ఈ కారణంగానే డిమాండ్ కూడా తక్కువగానే ఉంది. అయితే ఎంతోకొంత ఆదా అవుతుందని ఆశ పడి వెళ్లే వారికి ఇప్పుడు ఉల్లిపాయలు లేవు. శుక్రవారం ఉదయం జిల్లాకు సరుకు చేరుకుంది. కేవలం 16 టన్నుల సరుకు మాత్రమే రావడం, ఆరు రైతుబజార్లకు దాన్ని సర్దడంతో ఆదివారం ఉదయానికే నిల్వలు తరిగిపోయాయి. దీంతో వ్యాపారులు తమ వద్ద ఉన్న నిల్వలను పాత ధరకు అమ్ముకం చేస్తున్నారు. దీంతో ఆదివారం రైతు బజారుకు వెళ్లే వారు నిరాశతో వెనుదిరిగారు. అయితే మళ్లీ ఎప్పుడు సరుకు వస్తుందని అడిగితే చెప్పలేని పరిస్థితి.

పెదవి విరుస్తున్న వినియోగదారుడు..

గుంటూరులో కూడా వర్షాలు పడుతుండడంతో సరుకు అంత బాగాలేదు. దీంతో దిగుమతి చేస్తే ఇబ్బందవుతుందని భావించి అధికారులు ఆపేశారు. మళ్లీ ఎప్పుడు అమ్మకాలు జరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఉల్లి అమ్మకాలపై తీవ్రమైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ మాత్రం దానికే ఎందుకంత ప్రచారం, హడావుడి అన్న పెదవి విరుపులు వినియోగదారులు నుంచి వ్యక్తం అవుతున్నాయి. విషయంపై మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాసరావుని వివరణ కోరగా వాతావరణం కారణంగా సరుకు రాలేదని, మంగళవారం నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

విద్యా పరిరక్షణ కోసం ఉద్యమించాలి

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై రాము

విజయనగరం పూల్‌బాగ్: ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు ఉద్యమించాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో స్థానిక యూత్ హాస్టల్‌లో ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను నాశనం చేసి వాటి స్థానంలో కార్పొరేట్ విద్యను తెచ్చేందుకు ఏర్పాటు చేసిన సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ యాక్ట్–2017 వల్ల సేవా భావం పోతుందని, 12 శాతం ఫీజులు పెరుగుతాయని పేర్కొన్నారు. మాతృభాషను రద్దు చేసి బలవంతంగా ఇంగ్లిష్ రుద్దేందుకు తెచ్చిన జీఓ నం.14ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నా రు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ, వంటి విషజ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులను ఆదుకునే నాథుడే కరువయ్యాడని తెలిపారు. వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. హాస్ట ల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా కాస్మొటిక్, మెస్ చా ర్జీలు పెంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు డి శ్యామ్, ఎస్‌ఎఐ జిల్లా కార్యదర్శి బి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.అశోక్, జిల్లా అధ్యక్షు డు పి.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె.సురేష్ పాల్గొన్నారు.

సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్ చట్టాన్ని రద్దు చేయాలి



మాట్లాడుతున్న ఆపస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యుఎ.నర్సింహం

విజయనగరం అర్బన్:

ప్రాథమిక విద్య వ్యవస్థలో నూతనంగా తీసుకొస్తున్న సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్ చట్టాన్ని రద్దు చేయాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యుఎ. నర్సింహం డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ స్థానిక ఉపాధ్యాయ భవనంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం రూపొందించిన సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్ చట్టం వల్ల విద్యారంగం ప్రైవేటు సంస్థల ఆధీనంలోకి వెళ్తుందని, ఇప్పటికే ఉన్నత విద్యారంగం ఆ దిశగా నడుస్తోందని ఆరోపించారు. దీంతో ప్రాథమిక విద్య కూడా పేదలకు అందని పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. ఏకీకృత సర్వీసు విధానానికి చట్టబద్దత వచ్చిందని, దాన్ని ప్రభుత్వం జాప్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలవారీ పదోన్నతుల ప్రక్రియల్ని పునరుద్ధరించి ఆగస్టు నెల ఖాళీలను సెప్టెంబర్ 5 లోగా భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జాగాన రామునాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షుడు బిఎ. జగన్నాధరావు, ప్రధాన కార్యదర్శి శాంతిమూర్తి, హరి తదితరులు పాల్గొన్నారు.

దయానందుని ఆశయ సాధనకు కృషి చేయాలి

సీతానగరం (పార్వతీపురం):

ఎయిమ్ ఫర్ సేవ ఛాత్రాలయాల వ్యవస్థాపకుడు స్వామి దయానంద సరస్వతి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఏపీ, తెలంగాణ ఛాత్రాలయాల సమన్వయకర్త డి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సీతానగరం మండలంలోని లక్ష్మీతిరుమల లచ్చయ్యపేట ఎయిమ్ ఫర్ సేవ (అనాథాశ్రమం) ఛాత్రాలయంలో జరిగిన దయానందుని జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చెన్నైలో జన్మించిన దయానందుడు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించేందుకు దేశంలో 130 ఛాత్రాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో ఛాత్రాలయంలో 50 నుంచి 100 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యా బోధన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణాల్లో 15 ఛాత్రాలయాలు ఉన్నాయని తెలిపారు. వాటి నిర్వహణకు ఏర్పాటైన కమిటీలే నిధులను కూడా సమీకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తర్వాత బొబ్బిలికి చెందిన పారిశ్రామిక వేత్తలు కొత్తా రవి, కొత్తా రమేష్ కుటుంబ సభ్యులు విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్.అశోక్, పుల్లెల శ్రీనివాసరావు, టి.గురునాథరావు, ఎన్‌సీఎస్ ఏజీఎం జానికి రామ్, స్థానిక ఎయిమ్ ఫర్ సేవ ఇన్‌చార్జి ఎన్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

ఇకపై ప్రతినెలా వేతనం..

- పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్‌లోకి అంగన్‌వాడీ సిబ్బంది
- నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి జీతాలు

విజయనగరం ఫోర్ట్:

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు వేతన చెల్లింపుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. దీనివల్ల వారికి సకాలంలో వేతనాలు అందే అవకాశం ఉంది. ఇప్పటివరకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు వేతనాలు మూడు, నాలుగు నెలలకొకసారి అందుతుండేవి. వేతనాల కోసం ధర్నాలు, దీక్షలు చేయాల్సివచ్చేది. ఒకేసారి ఎక్కువ మొత్తంలో వేతనాలు వస్తుండడంతో వాటిని చెల్లించే సమయంలో కొంత నగదును కమీషన్ రూపంలో సిబ్బంది వసూలు చేసేవారనే ఆరోపణలు కూడా వినిపించేవి. సిబ్బందికి వేతనాలతో పాటు అద్దె, గ్యాస్‌బిల్లులు, ఇతరత్రా బిల్లులు విడుదలైన సమయంలో కూడా కార్యాలయాల సిబ్బంది కమీషన్ వసూలు చేసేవారనే విమర్శలున్నాయి. దీంతో బిల్లులు వచ్చాయన్నా దానికంటే కమీషన్‌కు ముట్టజెప్పాల్సి వస్తుందనే ఆవేదన సిబ్బందిలో ఉండేది. వీటికి చెక్ పెట్టడానికి ఐసీడీఎస్ ఉన్నతాధికారులు పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించారు. నూతన విధానం ప్రకారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల వేతనాలు, ఇతర బిల్లులు నేరుగా వారి ఖాతాల్లోనే జమ కానున్నాయి. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా జీతాలు అందనున్నాయి. జిల్లాలో 17 ఐసీడీఎస్ ప్రాజెక్టులుండగా, వాటి పరిధిలో 2977 అంగన్‌వాడీ, 742 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. నూతన విధానం వల్ల ప్రతి నెలా జీతాలు వచ్చే అవకాశం ఉండడంపై సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



విధులు నిర్వహిస్తున్నఅంగన్‌వాడీ కార్యకర్త

గిరిజనులంటే చిన్నచూపు....

- టీడీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర



ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర

సాలూరు: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి గిరిజనులన్నా, గిరిజన ప్రజాప్రతినిధులన్నా చిన్నచూపని, అందుకే అడుగడుగునా అవమానపరుస్తూ, అన్యాయం చేస్తున్నారని సాలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ కేంద్రపాలక మండలి సభ్యుడు పీడిక రాజన్నదొర ఆరోపించారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రొటోకాల్ ప్రకారం ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను సీనియర్ అధికారులతో గాని, స్థానిక అధికారులతో గాని ఆహ్వానించాల్సి ఉందన్నారు. అయితే గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణ కార్యక్రమానికి జిల్లాలో ఇద్దరు గిరిజన ఎమ్మెల్యేలున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గిరిజన ప్రజాప్రతినిధులను గౌరవించలేని ప్రభుత్వం గిరిజనులను ఉద్ధరిస్తుందా..? అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు పాచిపెంట మండలంలో తమ కుటుంబీకులకున్న భూములను ఉచితంగా ఇస్తామంటే కాదని, కొత్తవలస మండలంలో గిరిజనులు ముప్పై నలభై ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని నిర్మాణ పనులు చేపట్టడం తగదన్నారు. ఆయా భూములపై పూర్తి హక్కు కలిగిన గిరిజన రైతులకు పరిహారం ఇవ్వకుండా తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రమంత్రి అశోక్ ఇస్తామన్న భూములు విమానాశ్రయానికి దూరంగా ఉండడం వల్లే గిరిజన విశ్వవిద్యాలయానికి తీసుకోలేదని ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవం కాదన్నారు. అలాంటప్పుడు విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీ విమానాశ్రమానికి ఎంతదూరంలో ఉందో ప్రభుత్వమే చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదని, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాకంటక పాలన సాగిస్తున్న టీడీపీకి ప్రజల బుద్ధి చెబుతారన్నారు.

రెండు నెలల్లో చిత్రీకరణ పూర్తి

- దర్శకుడు ఆదిత్య



క్లాప్ కొడుతున్న దర్శకుడు ఆదిత్య

విజయనగరం టౌన్:

నారాయణమ్మ మెమోరియల్ ఫిల్మ్ అండ్ టీవీ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సందేశాత్మక చిత్రం షూటింగ్ రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు డైరెక్టర్ డాక్టర్ పీసీ ఆదిత్య తెలిపారు. ఆదివారం స్థానిక ఎన్‌సీఎస్ థియేటర్ వెనుక ఉన్నసంస్థ ఆవరణలో ముహూర్తపు షాట్‌ను చిత్రీకరించారు. అంతకుముందు నెల్లిమర్ల మాజీ ఎంపీపీ చిక్కాల సాంబశివరావు, మానాపురం వెంకటరమణ, ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డి .సూర్యప్రకాష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆదిత్య మాట్లాడుతూ డ్రగ్స్, సోషల్ మీడియా వలలో చిక్కుకున్న యువత ఎలాంటి సమస్యల్ని ఎదుర్కొన్నదీ.. ఎలా బయటపడిందన్న కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ పిళ్లా రామ్‌ప్రసాద్, కెమేరామన్ ఎం. అరవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడ్ల పంపిణీ రద్దు చేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు

విజయనగరం అర్బన్: పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించి గుడ్ల పంపిణీ పద్ధతిని రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘ జిల్లా కమిటీ ఆదివారం స్థానిక అమర్ భవనంలో వివిధ సంఘాలతో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథకంలో వాడుతున్న గుడ్లను రాష్ట్ర స్థాయి ఏజెన్సీకి ఇవ్వడం వల్ల నాణ్యమైన గుడ్లు అందడం లేదని ఆరోపించారు. గతంలో వలే భోజన నిర్వాహకులే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, సంఘ గౌరవ అధ్యక్షుడు ఎం.మురళీధర్, ప్రధాన కార్యదర్శి పెంకి లక్ష్మి, కోశాధికారి ఉంగరాల జయలక్ష్మి, వివిధ సంఘాల ప్రతినిధులు రొంగలి పోతన్న, రమణమ్మ, పీవీ రమణ, ఆల్తిమారయ్య, ఎస్.రంగరాజు, అప్పలనాయుడుదొర, కుమార్, పాల్గొన్నారు.

రాజీవ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- డీసీసీ అధ్యక్షుడు ఆదిరాజు

విజయనగరం ఫోర్ట్: రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు అన్నారు. ఆదివారం స్థానిక డీసీసీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశం ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు ఉచిత విద్యను అందించిన ఘనత రాజీవ్‌కే దక్కిందని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పార్టీ నాయకులు భానుమూర్తి, శ్రీనివాస్, ప్రసాద్, పాల్గొన్నారు.

జయంతి సావిత్రికి హరికథా చూడామణి బిరుదు ప్రదానం నేడు

- హాజరుకానున్న ఎమ్మెల్సీ కోలగట్ల



జయంతి సావిత్రి భాగవతారిణి

విజయనగరం టౌన్: ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంత్యుత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించే సభా కార్యక్రమంలో జయంతి సావిత్రి భాగవతారిణికి 2017 సంవత్సరానికి గాను హరికథా చూడామణి బిరుదు ప్రదానం చేయనున్నట్లు ఉత్సవ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. గోపాలరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కార్యక్రమానికి ముఖ్య అతిథగా సాయి ఫౌండేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి హాజరవుతారన్నారు. 1987 నుంచి హరికథ చూడామణి బిరుదును ప్రతి ఏటా హరికథను విశ్వవ్యాప్తం చేస్తున్న వారికి అందజేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

జయంతి ప్రస్థానం..

జయంతి సావిత్రి భాగవతారిణి 1962 మార్చి 17న హైదరాబాద్‌లో పెమ్మరాజు భ్రమరాంబ, జగన్నాథరావులకు జన్మించారు. కపిలేశ్వరపురం సర్వారాయ హరికథా గురుకులంలో వడ్లమాని నరసింహదాసు, రాజశేఖరుని లక్ష్మీపతి భాగవతారులు, ముదపాక మల్లేశ్వరరావు, గుడిపాటి భాస్కర శర్మల వద్ద విద్యాభ్యాసం చేశారు. యదార్ధ రామాయణం, శ్రీ మహాభారతం, శ్రీ మద్భాగవతం, తదితర 20 కథలు నేర్చుకున్నారు. ఆకాశవాణి రేడియో, విజయవాడలో 2002 నుంచి ఎ గ్రేడ్ కళాకారిణిగా గుర్తింపు పొందారు. ఈమెకు శంకరమఠం ప్రతినిధులు హరికథ రాజహంస బిరుదును గతంలో ప్రదానం చేశారు. అదేవిధంగా వేములవాడ సంస్కృత కళాశాల 'హరికథా రత్న' బిరుదు, వాసవీ ముక్కళ మండ్రం కోయంబత్తూరు ఆధ్వర్యంలో 'హరికథా భారతి ' బిరుదును సత్కరించారు. అమెరికా, లండన్, మలేషియాలలో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. 1992 నుంచి హరికథా ప్రచార ఉద్యోగినిగా అన్నమాచార్య ప్రాజెక్ట్, తిరుమల తిరుపతిదేవస్థానంలో విధులు నిర్వహిస్తున్నారు.

రైతుల సహకారంతోనే పాడిపరిశ్రమ అభివృద్ధి

- కేంద్ర పౌర విమానయానశాఖా మంత్రి అశోక్ గజపతిరాజు



స్టాల్స్‌ను తిలకిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు అశోక్, సుజయ్, కలెక్టర్ వివేక్‌యాదవ్, తదితరులు

విజయనగరం రూరల్: పాడిపరిశ్రమ అభివృద్ధికి రైతులు చేయి చేయి కలిపి సహకరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి పి. అశోక్‌గజపతిరాజు పిలుపునిచ్చారు. విజయనగరం మండలం రాకోడులో పశుసంవర్ధకశాఖ, మార్కెటింగ్ యార్డు సంయుక్తంగా నిర్వహించిన 'ఏడాదికో దూడ' కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అశోక్ మాట్లాడుతూ, ఏడాదికో దూడ కార్యక్రమం రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. విజయనగరం మండలం ద్వారపూడి గ్రామంలో ప్రారంభించిన చిట్టి గురువులు కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఎంత పేరుప్రఖ్యాతులు వచ్చాయో.. ఏడాదికో దూడ కార్యక్రమాన్ని కూడా అదేవిధంగా విజయవంతం చేయాలని కోరారు. రైతులు, పశు సంవర్ధకశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పాడి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. 34 మండలాల్లో 34 గ్రామాలను ఎంపికచేసి ఏడాదికో దూడ కార్యక్రమం అమలు చేయాలని చెప్పారు.

ఎల్లకాలం సబ్సిడీ ఆశించకూడదు : మంత్రి సుజయ్

రైతులు ఎల్లకాలం సబ్సిడీ ఆశించకూడదని రాష్ట్ర భూగర్భ గనుల శాఖామాత్యులు సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. ఏడాదికో దూడ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడతూ, ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని రైతులు లాభాలు ఆర్జించాలన్నారు. పశు సంవర్ధకశాఖ అధికారులు అందించిన సూచనలు పాటిస్తే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ, మండలంలోని ద్వారపూడి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సోలార్‌ప్లాంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన సమయంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి ఏడాదికో దూడ కార్యక్రమం చేపట్టాలని కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు ఆలోచన చేశారన్నారు. నేడు అది కార్యరూపం దాల్చడం ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ, జిల్లా రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై ఎక్కువగా ఆధారపడి ఉన్నారన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభించి సాగుచేస్తే వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని సూచించారు. అనంతరం దాణామృతం, క్షీరసాగర పథకం, పెరటికోళ్ల పెంపకం, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, గడ్డి కోత యంత్రాలు, చూడు పడ్డల పెంపక పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు తిలకించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ స్వాతరాణి, ఎమ్మెల్యేలు కేఏ నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, విజయనగరం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సైలాడ త్రినాథరావు, సర్పంచ్ పి.రామకృష్ణ, పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు వై.సింహాచలం, డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.జగన్నాథం, వీపీసీ ఇన్‌చార్జి ఎం.కిషోర్, మార్కెటింగ్, పశుసంవర్ధకశాఖ, మండలశాఖ అధికారులు, గ్రామస్తులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీవీకేలో వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభం

విజయనగరం అర్బన్: పట్టణంలోని మహారాణిపేట విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన బీవీకే విద్యాకేంద్రం పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు ఆదివారం విజ్ఞానపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 12 పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు పాల్గొని నమూనాలు ప్రదర్శించారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించామని పాఠశాల నిర్వాహకుడు జగన్నాథం తెలిపారు. ఎంపికైన విజేతలకు త్వరలో విశాఖలో బహుమతి ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మెరుగు'కు స్పందన


మాట్లాడుతున్న రచయిత దూరి వెంకటరావు

విజయనగరం టౌన్ : పట్టణంలోని గురజాడ గృహంలో సాహితీ ప్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన 'మెరుగు' సాహిత్య కార్యక్రమానికి జిల్లా రచయితల నుంచి విశేష స్పందన లభించింది. సంస్థ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చల్లపిల్ల శ్యామల ఆధ్వర్యంలో రచయితలు తమ రచనలను మెరుగుపరిచారు. కార్యక్రమంలో ప్రముఖ రచయితలు దూరి వెంకటరావు, పాయల మురళీ కృష్ణ, మానాపురం చంద్రశేఖర్, వరలక్ష్మి, కుసుమ, సంస్థ కోశాధికారి హైమావతి, సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

సాక్షి సినిమా

హిమగిరి - అనేబుల్ క్రియేషన్

కృష్ణా -జయ జానకి నాయక

సప్తగిరి -లై

లీలామహల్ - జయ జానకి నాయక

రంజని - ఆనందో బ్రహ్మ

శివరంజిని - ఆనందో బ్రహ్మ

ఎన్‌సీఎస్ - లై

న్యూపూర్ణ -నేనే రాజు నేనే మంత్రి

ఆదిత్య - నక్షత్రం

ఐనాక్స్ :
ఆనందో బ్రహ్మ
నేనే రాజు నేనే మంత్రి
జయ జానకి నాయక
ఫిదా
అనేబుల్ క్రియేషన్

గ్యాస్ సమాచారం

గ్యాస్ ఏజెన్సీ	బుక్ చేసిన తేదీ	డెలివరీతేదీ
సాయి హెచ్‌పీ(234523)	21	23
ఎన్‌సీఎస్ (224177)	21	23
ఎన్‌వీఆర్ (225810)	21	23
శ్రీనివాస(224301)	21	23

రైతుబజారు ధరలు (ఆదివారం)

కూరగాయలు	ధర		
వంగ(తెలుపు)	రూ.26	బంగాళాదుంపలు	రూ.10
వంగ(నలుపు)	రూ.24	అల్లం	రూ.55
టమాటా దేశవాళీ	రూ.46	పచ్చిమిర్చి	రూ.55
టమాటా హైబ్రిడ్	రూ. 40	వెల్లుల్లి	రూ.50
బెండ	రూ.22	గోరుచిక్కుడు	రూ.28
కాకర	రూ.18	మునక్కాడలు	రూ.48
బీర	రూ.20	కాప్సికమ్	రూ.45
క్యాబేజీ	రూ.22	కీరదోస	రూ.24
పొడుగు చిక్కుడు	రూ.27/32	నక్కదోస	రూ.18
క్యారట్	రూ.26	కంద	రూ.28
దొండ	రూ.27	చామ	రూ.22
బీట్‌రూట్	రూ.34	ఫ్రెంచ్ బీన్స్	రూ.47
ఉల్లిపాయలు	రూ.23	పొటల్స్	రూ.44
		ఆగాకరకాయలు	రూ.44/78

రాకపోకలు సాగించేదెలా..?

- గాజులరేగలో పాడైన రహదారులు
- నిరసన వ్యక్తం చేసిన స్థానికులు


నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు


చెరువులా మారిన రోడ్డు

విజయనగరం కంటోన్మెంట్: పట్టణంలోని నీళ్ల ట్యాంకు నుంచి గాజులరేగ వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలు ఎలా సాగించాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. 39వ వార్డు పరిధి గాజులరేగలో ఉన్న మిల్లులకు వచ్చీపోయే వాహనాల వల్ల రోడ్డు దారుణంగా దెబ్బతిన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు సప్ప ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు రౌతు భాస్కరరెడ్డిల ఆధ్వర్యంలో స్థానికులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. లారీలు, వ్యానులు, పెద్ద లారీల రాకలతో రోడ్డు పూర్తిగా పాడైందని వాపోయారు.

గోతుల్లో వర్షపు నీరు చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బీసెంట్ స్కూల్, శారదా విద్యాపీఠ్, గురుదత్తా, గీతాంజలి, బీపీఎం స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, వందలాది మంది కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ రహదారి పైనుంచే రాకపోకలు సాగిస్తారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గీతారెడ్డి, పట్టణ కోశాధికారి ఎస్‌కే సలీం, పట్టణకార్యదర్శి టి. చిన్ని, సభ్యులు ఎం. అసిరిరెడ్డి, ఎస్‌కే బహదూర్, ఎస్‌కే సోను, కె. దేవి, 39వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా 'పాతూరు' జయంతి

విజయనగరం అర్బన్: గ్రంథాలయోద్యమ రూపశిల్పి పాతూరి నాగభూషణం 107వ జయంతిని పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ సంఘ జిల్లా కమిటీ, ప్రజా గ్రంథాలయ నిర్వాహకులు సంయుక్తంగా స్థానిక ప్రజా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా పాతూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఎస్‌ఎస్ రాజు మాట్లాడుతూ, గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రంథాలయం ఏర్పడడానికి పాతూరు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రజాగ్రంథాలయ నిర్వాహకుడు షణ్ముకరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ సీనియర్ కార్యకర్త అబ్దుల్ రవూఫ్, సంఘ జిల్లా సభ్యులు సత్యనారాయణ, గోపీనాథ్, ఈఎస్‌ఎన్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

– వ్యాసరచన పోటీలు...

సరస్వతి సేవా సమితి, గ్రంథాలయ సంఘ సంయుక్త నిర్వహణలో పట్టణంలోని సత్య డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ ఉద్యమకారుడు పాతూరి జయంతి నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాటూరి జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ విభాగం అధికారి ఎం.సత్యవేణి, గ్రంథాలయ సంఘ సీనియర్ కార్యకర్త అబ్దుల్ రవూఫ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పడితే అంతే..


ద్వారపూడిలో అధ్వానంగా ఉన్న ఆటస్థలం


గుంకలాం గ్రామం మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న ద్వారపూడి- గుంకలాం- నందాం రోడ్డు

విజయనగరం రూరల్: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలు, రోడ్లు అధ్వానంగా మారాయి. అధికారులు, పాలకులు స్పందించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దేశంలోనే పేరుప్రఖ్యాతులు పొందిన సన్‌సద్ గ్రామమైన ద్వారపూడి ఉన్న ఆట స్థలం బురదతో అధ్వానంగా మారింది. అలాగే ఇటీవల ఎనిమిది కోట్ల రూపాయలతో ద్వారపూడి జంక్షన్ నుంచి గుంకలాం మీదుగా నందాం వెళ్లే రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోలకు వాహనచోదకులు ఇబ్బం పడుతున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా పడిపోక తప్పదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారులను అభివృద్ధి చేయాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

బీజేపీలో పలువురి చేరిక

విజయనగరం అర్బన్: జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన మాజీ సైనిక కుటుంబ సభ్యులు బీజేపీలో చేరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వీరికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాకలపాటి సన్యాసిరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పాలన అవినీతిరహితంగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, మాజీ సైనికుల సంఘ అధ్యక్షుడు దేవర ఈశ్వరరావు, సభ్యులు గోపాలరావు, వెంకటరావు, వివేక్, నరసింగరావు, వైకుంటరావు, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా కాలువ నిర్మాణం



విజయనగరం రూరల్: మండల పరిధిలోని గుంకలాంలో కాలువ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న కాలువతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. దీంతో అధికారులు స్పందించి పంచాయతీరాజ్ నిధులతో కాలువ నిర్మించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సేవలు విస్తృతపరచాలి



విజయనగరం మున్సిపాలిటీ: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాని క్లబ్ గవర్నర్ జీవీ రామారావు సూచించారు. ఆదివారం స్థానిక ఎస్‌వీఎన్ లేక్ ప్యాలెస్‌లో రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో రోటరీ పబ్లిక్ ఇమేజ్‌పై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 50 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ జిల్లాలో ఎనలేని సేవలు చేస్తూ, శాశ్వత ప్రాజెక్టులు చేపడుతోందన్నారు. రోటరీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్నా వాటిని ప్రచారం చేసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి కిరణ్, చైర్మన్లు ఎం.రామారావు, టీఎల్‌ఎన్ మూర్తి, డీఎస్పీ లింగం, ఎం.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఉష్ట పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టిండాన్స్
2) టిండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిపెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలోవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

విజయనగరం | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

IBPS RRB Special Reasoning

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 2) 2 3) 4 4) 1
5) 4 6) 1

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75
and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):


Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet


13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 : +2 +3
(3rd from right) P 8 Z −2 −3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A : −2 −3
(6th from right) £ L ? +2 +3

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహాం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

విజయనగరం మున్సిపాలిటీ: పాత్రికేయులు వృత్తి ధర్మాన్ని పాటించడంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఏపీడబ్ల్యూజే జిల్లా సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాత్రికేయులు తమ విధి నిర్వహణలో ధర్మాన్ని విడవకూడదని సూచించారు. ఎలక్ట్రానిక్ మీడియాను కూడా జర్నలిస్టుల పరిధిలోనికి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో యూనియన్ కేంద్ర కమిటీ సభ్యుడు ఎ.ఆంజనేయులు ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్రమంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, ఎమ్మెల్యేలు మీసాల గీత, కేఏ నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దిమిలి అచ్యుతరావు, యూనియన్ నాయకులు మహాపాత్రో, రాధాకృష్ణ, పీఎస్ఏ శివప్రసాద్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

భలే వ్యాపారం

- రాయితీలను డిపాజిట్లు చేస్తున్న వైనం
- పట్టించుకోని యంత్రాంగం

కార్పొరేషన్	లక్ష్యం	మంజూరు
బీసీ కార్పొరేషన్	2,169	1630
కాపు కార్పొరేషన్	1166	880
ఎస్సీ కార్పొరేషన్	1309	796



ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం

విజయనగరం కంటోన్మెంట్:



పక్క చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు అలమండ రవి, బొబ్బిలి పట్టణంలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. సొంతంగా కొత్త పరికరాలు కొనుగోలు చేసుకునేందుకు బొబ్బిలి యూనియన్ బ్యాంకులో ఎస్సీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేశాడు. ఇతనికి రూ.రెండు లక్షల యూనిట్ మంజూరైంది. వాస్తవానికి ఇతనికి రెండు లక్షలు ఇవ్వాల్సి ఉండగా బ్యాంకు మేనేజర్ రూ.90 వేలు మాత్రమే ఇచ్చారు. ఎన్నిసార్లు బ్యాంకుకు తిరిగినా ఫలితం లేకపోయింది. మరి సబ్సిడీ ఏమైందో తెలియదు. కేవలం ఒక్క రవికుమార్ మాత్రమే కాదు. జిల్లాలోని వేలాదిమంది లబ్ధిదారులది ఇదే పరిస్థితి. యూనిట్ల ఏర్పాటుకు సరిపడా రుణం ఇవ్వడం లేదని, డిపాజిట్లు మాత్రం చేసుకుంటూ వారి వ్యాపారం చూసుకుంటున్నారని వాపోతున్నారు. ఈ వ్యవహారం కార్పొరేషన్ అధికారులు కూడా క్షేత్ర పర్యవేక్షణలో గుర్తించినా చర్యలు లేకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం రుణాలకు బడ్జెట్ విడుదల చేయడమే గగనంగా మారితే అందులోనూ బ్యాంకర్లు తమ వ్యాపారం చూపిస్తున్నారు. కార్పొరేషన్లు ఇచ్చే సబ్సిడీలను తమ బ్యాంకుల్లో డిపాజిట్లుగా వేసుకుని వారికి పూర్తిస్థాయి రుణాలు ఇవ్వడం లేదు. దీంతో అటు కార్పొరేషన్లు ఇచ్చే సబ్సిడీ రుణాలు లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాయి. జిల్లాలో బీసీ, ఎస్సీ, కాపు కార్పొరేషన్‌ల నుంచి 4,644 యూనిట్లు మంజూరుకు లక్ష్యంగా నిర్ణయించారు. వీటికి జిల్లా వ్యాప్తంగా సుమారు 38 వేల మంది దరఖాస్తు చేశారు. వీరిలో కేవలం 3,306 మందికి మాత్రమే యూనిట్లు మంజూరు చేశారు. ఇందులో చాలా మందికి సబ్సిడీ వచ్చింది. రూ.లక్ష రుణంతో పాటు రూ.లక్ష సబ్సిడీ ఇవ్వాల్సి ఉంది. అయితే, బ్యాంకర్లు సబ్సిడీని డిపాజిట్‌గా చేసుకుని దానిని కూడా రుణం రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. డిపాజిట్ చేసిన రూ.లక్షకు వడ్డీ ఇవ్వరు. అదే సమయంలో ఇచ్చిన రెండు రూ.లక్షల్లో ఒక లక్ష రూపాయలకు వడ్డీ వేయరు. ఇదీ విధానం. ప్రస్తుతం బ్యాంకర్లు డిపాజిట్ చేసుకుంటున్నారే తప్ప రుణంగా మిగతా రూ.లక్ష ఇవ్వడం లేదు. కేవలం లక్ష రుణం మాత్రమే ఇస్తున్నారు. మరికొన్ని చోట్ల రూ.20 వేల నుంచి రూ.50 వేలు మాత్రమే రుణం ఇస్తున్నారు. మరో పక్క పూర్తిగా చెల్లిస్తే మిగతా రుణం ఇస్తామని ఇవ్వాల్సిన రుణాన్నే వాయిదాలుగా చేస్తున్నారు. దీంతో యూనిట్‌కు సరిపడా రుణాలు అందక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో జన్మభూమి కమిటీలు, రాజకీయ నాయకులు తమకు నచ్చిన వారికి ఎంపిక చేసుకోగా అందులోనూ బ్యాంకర్లు డిపాజిట్ల రూపంలో కొంత మొత్తాన్ని లాగేసుకుంటున్నారు. పూర్తి స్థాయిలో రుణాలు ఇవ్వాల్సి వచ్చినా వారికి ఇవ్వడం లేదు. దీంతో కార్పొరేషన్ల రుణ లక్ష్యం నీరుగారుతోంది.

పట్టించుకోని జన్మభూమి కమిటీలు..

జన్మభూమి కమిటీలు రుణాల కోసం తమవారిని ఎంపిక చేస్తున్నా వారికి రుణాలు మంజూరు చేయించడంలో మాత్రం పట్టించుకోవడం లేదు. వారి వెనుక తిరుగుతున్న లబ్ధిదారులకు చేతి చమురు వదులుతోందే తప్ప రుణాలు, సబ్సిడీలు అందడం లేదు.

వేడుకగా ఆదిభట్ల 153వ జయంతి

- పురవీధుల్లో ర్యాలీ
- గాంధీపార్కులో ప్రత్యేక పూజలు
- ఆకట్టుకున్న హరికథలు

విజయనగరం టౌన్: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతోత్సవాలు స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఉదయం కానుకుర్తివారి వీధిలో ఉన్న దాసు గృహంలో వారి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం దాసు చిత్రపటంతో మూడులాంతర్ల, గంటస్తంభం మీదుగా ఊరేగింపు నిర్వహించారు. గాంధీపార్కులో ఉన్న ఆదిభట్ల విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.గోపాలరావు నేత్రత్వంలో సభ్యులు, సాహితీఅభిమానులు ఆదిభట్ల చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ, ప్రతి ఏటా ఆదిభట్ల ఆరాధనోత్సవాలు నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. హరికథను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఆదిభట్ల అని కొనియాడారు. అటువంటి మహానుభావున్ని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పీవీ నరసింహరాజు (బుచ్చిబాబు), అప్పసాని రంగారావుదొర, కాళ్ల నిర్మల, దేవరాజు గోపాలకృష్ణ, భోగరాజు సూర్యలక్ష్మి, అధిక సంఖ్యలో సాహితీఅభిమానులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హరికథలు

ప్రముఖ హరికథా కళాకారిణి, మూవీ ఆర్టిస్ట్ పడాల కల్యాణి ' సీతా కల్యాణం' హరికథను వివరించిన తీరు ఆహూతులను ఆకట్టుకుంది. కపిలేశ్వరపురం సర్వారాయ హరికథా పాఠశాలకు చెందిన పల్లవి 'ద్రౌపదీ స్వయంవరం', పతివాడ జానకీదేవి చెప్పిన 'విశ్వామిత్ర యాగనం రక్షణం' ఆద్యంతం అద్భుతంగా సాగింది. అలాగే పీలేరుకు చెందిన కె.పూజిత 'భీష్మ విజయం', ఆదిభట్ల రవి భాగవతులు చెప్పిన 'హరిసర్వోత్తమ గోవింద', కాకర్ల హనుమంతురావు (రాయగడ) 'భీష్మ ప్రతిజ్ఞ' ఆహూతుల కరతాళధ్వనులందుకుంది. చిరువోలు బంగారు లక్ష్మి చెప్పిన మారుతి చిటికలు, అనంతరం కొలచిన హరినాథ బాబా 'ద్రౌపదీ విజయం' ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కల్యాణిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



ఆదిభట్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

ఆదిభట్ల స్వగృహంలో ..

హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జయంతిని స్థానిక కానుకుర్తివారి వీధిలో గల ఆదిభట్ల స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఆదిభట్ల ముని మనుమడు ఆనంద నారాయణదాసు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహరాజా సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ బురిడి అనురాధ పరుశురాంను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆనంద నారాయణదాసు మాట్లాడుతూ, మా తాతగారైన ఆదిభట్ల ఉత్సవాలను ప్రతి ఏటా మా కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహిస్తుంటామన్నారు. కార్యక్రమంలో ఆదిభట్ల ముని మనుమరాలు కామేశ్వరమ్మ, రాజ్యలక్ష్మి, క్రాంతి, మంజూష, డాక్టర్ ఎన్‌వీఎస్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



హరికథాగానం చేస్తున్న హరికథా భాగవతారిణి , మూవీఆర్టిస్ట్ కల్యాణి

శారీరక దారుఢ్యం ఎంతో అవసరం

- పీటీసీ ప్రిన్సిపాల్ రాజశిఖామణి

విజయనగరం మున్సిపాలిటీ: మనిషికి శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని, ప్రస్తుత బాడీ బిల్డర్లు అన్ని క్రీడల్లో రాణించాలని పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ కె.రాజశిఖామణి అన్నారు. బాడీ ఫిట్‌నెస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల రాష్ట్ర స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో పతకాలు సాధించిన వారిని అభినందించారు. అనంతరం బాడీబిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రెడ్డి శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ, బాడీ బిల్డింగ్‌ను యజ్ఞంలా చేయాలన్నారు. కోడిరామ్మూర్తి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న మీరు దేశం గర్వపడేలా అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. రెడ్డి శంకరరావు మాట్లాడుతూ, జిల్లాలో బాడీబిల్డర్స్ అకాడమీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కోరాడ.ఈశ్వరరావు, బిల్డర్లు పట్నాయక్, బాలకృష్ణ, చైతన్యకృష్ణ, మధు, తదితరులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన బాడీ బిల్డర్లను అభినందిస్తున్న శిఖామణి

ఆకట్టుకున్న 'గురజాడ మళ్లీ పుట్టాడు'



కన్యాశుల్కం నాటకంలో ఓ సన్నివేశం

విజయనగరం టౌన్: తెలుగు భాషా సేవా సంఘం కార్యాలయంలో శ్రీనివాసా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శించిన 'గురజాడ మళ్లీపుట్టాడు' నాటిక ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. నాటికలో గిరీశంగా ఇ. పవన్‌కల్యాణ్, బుచ్చమ్మగా పి .దీప్తి, పంతులుగా కె. మనోజ్, రామప్పపంతులుగా ఎస్.సతీష్, తదితరులు నటించగా, దర్శకత్వ బాధ్యతలను ఆర్‌బీ రామానాయాడు చేపట్టారు.

విజయనగరం | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి



మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న పాల్తేరు కుమ్మర్లు

మా మంచి మట్టి గణపయ్య

వినాయక చవితి.. అందరి పండగ. వీధివీధినా విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుతారు. చిన్నారులు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొంటారు. అయితే... పూజించే విగ్రహాల విషయంలో కాస్త జాగ్రత్తలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ఆకర్షణీయమైన, రసాయనిక రంగులు పూసిన విగ్రహాల జోలికి వెళ్లొద్దంటున్నారు. మట్టి వినాయక విగ్రహాలనే పూజించి పర్యావరణానికి మేలు చేయాలని కోరుతున్నారు.

- మట్టి విగ్రహాలనే పూజించాలంటున్న పర్యావరణ ప్రేమికులు
- విరివిగా అవగాహన సదస్సులు
- ఆకర్షణీయంగా రంగులు పూసిన బొమ్మలజోలికి పోవద్దని యువతకు పిలుపు
- మట్టి విగ్రహాల తయారీలో నిమగ్నమైన కుమ్మర్లు, కళాకారులు

బాడంగి/సీతానగరం: కుమ్మర్లు, పలువురు కళాకారులు జిల్లాలో విరివిగా మట్టివిగ్రహాలను తయారు చేస్తున్నారు. ఈ బొమ్మలు త్వరగా మట్టిలో కలిసిపోతాయి. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగదు. ఎన్ని విగ్రహాలు పూజించినా మానవాళికి హానిజరగదు. రసాయనికి రంగులు అద్దిన బొమ్మలతో జలం కలుషితమవుతుంది. ఆ జలంలో స్నానం చేసిన వారికి చర్మవ్యాధులు సోకుతాయి. ఆ నీటిని తాగిన పశువులు వ్యాధుల బారిన పడతాయి. కొన్నిసార్లు ప్రాణహాని తప్పదు. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని, పర్యావరణానికి మేలు చేయాలని పర్యావరణ ప్రేమికులు పిలుపునిస్తున్నారు. కుమ్మర్లు, కళాకారుల చేతిలో తయారైన అందమైన బొమ్మలను కొనుగోలుచేసి వినాయక ఉత్సవాలను వేడుకగా జరుపుకోవాలని పిలుపునిస్తున్నారు.

మట్టివిగ్రహాల తయారీలో కుమ్మర్లు..

బాడంగి మండలం పాల్తేరు, సీతానగరం మండల కేంద్రంలోని కుమ్మర్లు మట్టి విగ్రహాలను విరివిగా తయారు చేస్తున్నారు. అందమైన ఆకృతుల్లో విగ్రహాలను రూపొందిస్తున్నారు. బొబ్బిలి సమీపంలోని మల్లంపేట నుంచి మట్టిని తెప్పించుకొని బొమ్మలు చేస్తున్నారు. కావాల్సిన వారు సంప్రదిస్తే తక్కువ ధరకే మట్టివిగ్రహాలు లభ్యమవుతాయి.



మట్టి విగ్రహాలే మేలు

మట్టితో తయారు చేస్తున్న దేవుడు బొమ్మలు వాతావరణ కాలుష్యానికి, మానవ మనుగడకు చాలమంచివి. ప్రభుత్వం కూడా మట్టిబొమ్మలనే వినియోగించాలని చెబుతున్నా మార్కెట్లో పౌడర్‌తో చేసిన బొమ్మలకే మొగ్గుచూపుతుండడం విచారకరం.

–**కానూరు వీరన్న**, మట్టివిగ్రహకళాకారుడు, పాల్తేరు



డిమాండ్ తగ్గింది..

ప్రస్తుతం మార్కెట్లో మట్టి బొమ్మలకు డిమాండుతగ్గింది.ఎక్కువమంది ప్లాస్ట్ ఆఫ్ పారిస్‌తో చేసిన బొమ్మలకే మొగ్గుచూపుతున్నారు. గతంలో వచ్చిన మాదిరిగా ఆదాయం రావడం లేదు.అయినా చేతివృత్తిని మానుకోలేక పోతున్నాం. –**అమలాపురం రామారావు**, మట్టివిగ్రహాల తయారీదారు, పాల్తేరు



మట్టినే నమ్ముకున్నాం..

చదువుకోకపోవడంతో మట్టి విగ్రహాల తయారీనే వృత్తిగా మార్చుకున్నాం. ఒకప్పుడు మంచి ఆదాయం వచ్చేది. మట్టి విగ్రహాలను పూజించడంతో సమాజానికి మేలు జరిగేది. ఇప్పుడు యువత అంతా ఆకర్షణీయమైన రంగుల బొమ్మల కోసం పాకులాడుతున్నారు. కాలుష్యానికి హాని తలపెడుతున్నారు.

–**చింతల సత్యనారాయణ**, మట్టి విగ్రహ కళాకారుడు, పాల్తేరు



సంస్థ సభ్యులకు విగ్రహాలను అందజేస్తున్న దాత మధుసూధనరావు, తదితరులు

మట్టి విగ్రహాలనే పూజిద్దాం..

విజయనగరం టౌన్: ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అమ్మానాన్న స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తిరుపతిరావు పిలుపునిచ్చారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఆవరణలో ఆదివారం వెయ్యి విగ్రహాలను పంపిణీకి సిద్ధం చేశారు. పెద్ద, చిన్న సైజుల్లో ఉన్న విగ్రహాలను వేర్వేరుగా చేసి భక్తులకు ఉచితంగా అందజేస్తామన్నారు. దీనికి విజయ బ్యాంకు ఉద్యోగి పారపూడి మధుసూధనరావు దాతగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ నెల 22న మంగళవారం ఉదయం 7 గంటల నుంచి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీవీ నరసింహాచార్యులు, కృష్ణారావు, చెల్లాయమ్మ, ఉమామహేశ్వరరావు, భక్త మండలి సభ్యులు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



సీతానగరం: మట్టివిగ్రహాలకు తుదిమెరుగులు అద్దుతున్న సీహెచ్ త్రినాథ్

తెలుగు టైటాన్స్ జట్టుకు థామస్‌పేట కుర్రోడు

- ప్రో కబడ్డీ సీజన్-5 చాంపియన్‌షిప్‌కు ఎంపికైన పాండ్రంకి జ్యోతివరప్రసాద్
- తెలుగు టైటాన్స్‌లో జట్టులో ఒకే ఒక్క తెలుగు క్రీడాకారునిగా గుర్తింపు
- పేద కుటుంబం క్రీడాకారుని కష్టానికి దక్కిన ఫలితం
- ఆనందంలో కుటుంబ సభ్యులు, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు



తెలుగు టైటాన్స్ జట్టు సభ్యులతో

విజయనగరం మున్సిపాలిటీ: క్రీడాభిమానులను నాలుగు సీజన్‌లలో ఉర్రూతలూగించి... 5వ సీజన్‌లో వీక్షకుల ఆదరణ చూరగొంటున్న ప్రో కబడ్డీ జట్టులో నెల్లిమర్ల మండలం థామస్‌పేట కుర్రోడికి చోటు దక్కింది. అంతర్జాతీయ స్థాయి కబడ్డీ కోర్టులో గ్రామానికి చెందిన పాండ్రంకి జ్యోతివరప్రసాద్ కూత పెట్టేందుకు సిద్ధమయ్యాడు. విజయనగరం సత్తాను చూపేందుకు ఉత్సాహపడుతున్నాడు. ప్రో కబడ్డీ సీజన్-1లో చాంపియన్‌షిప్‌ను దక్కించుకున్న మన తెలుగు టైటాన్స్ జట్టులో ఒకే ఒక్క తెలుగోడికి స్థానం దక్కడం గమనార్హం.

గల్లీ నుంచి ముంబాయికి ఇలా....

అండర్-19 స్కూల్ గేమ్స్ జాతీయ పోటీలతో పాటు, అంతర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రసాద్ క్రీడా ప్రస్థానం చాలా వేగంగా సాగిపోయింది. ప్రో కబడ్డీ చాంపియన్ షిప్ గత నాలుగు సీజన్‌లలో కేవలం 8 జట్లతోనే నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న 5వ సీజన్‌లో అదనంగా మరో నాలుగు జట్లకు అవకాశం కల్పించారు. దీంతో 12 జట్లు లీగ్‌లో చాంపియన్‌షిప్‌ను దక్కించుకునేందుకు హోరా.. హోరీగా.. తలపడుతున్నాయి. పోటీల నిర్వాహకులు జట్ల సంఖ్యను పెంచడంతో జ్యోతివరప్రసాద్‌కు అదృష్టం వరించింది. పెరిగిన జట్లలో ప్రతిభ గల 20 సంవత్సరాల లోపు క్రీడాకారులకు స్థానం కల్పించాలని నిర్వాహకులు నిర్ణయించగా.. ఆ దిశగా దేశంలోని పలు ముఖ్య పట్టణాల్లో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి విశాఖపట్నం పోర్టు స్టేడియంలో నిర్వహించిన ఎంపికల్లో పాల్గొన్న జ్యోతివరప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో నిర్వహించే 10 రోజుల శిక్షణకు ఎంపికైన 12 మంది క్రీడాకారుల్లో స్థానం దక్కించుకున్నాడు. ఇలా దేశ వ్యాప్తంగా 120 మంది క్రీడాకారులు ఆ వేదికలో శిక్షణ పొందగా... వారికి దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో మరో 40 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఇలా ఎంపిక చేసిన 120 మందిలో 50 మంది క్రీడాకారులకు నూతన జట్లలో అవకాశం కల్పించగా.. ప్రో కబడ్డీ క్రీడాకారుల వేలంలో తెలుగు టైటాన్స్ జట్టు ఏడాదికి రూ.5 లక్షలు చొప్పు చెల్లించేందుకు రెండేళ్ల లీజుకు జ్యోతి వరప్రసాద్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

ఒకే ఒక్కడు..

ఇప్పటికీ వరకు తెలుగు టైటాన్స్ జట్టులో ఒక్క తెలుగు క్రీడాకారుడు లేడు. గత నాలుగు సీజన్‌లో ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన క్రీడాకారులు ఈ లీగ్ చాంపియన్‌షిప్‌లో తెలుగు టైటాన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ లోటును జ్యోతివరప్రసాద్ తీర్చాడు. రెండు తెలుగు రాష్ట్రాల ఖ్యాతిని నిలబెట్టాడు. మొత్తం 18 మంది జట్టు సభ్యుల్లో రైట్ కవర్ డిఫెండర్‌గా స్థానం దక్కించుకున్నాడు.

ప్రసాద్ ఎంపికలో వీరి పాత్ర కీలకం..

వరప్రసాద్ ప్రోకబడ్డీ లీగ్ చాంపియన్‌షిప్‌లో తెలుగు టైటాన్స్ జట్టు ఎంపిక కావడంలో జిల్లాకు చెందిన ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇజ్జపురెడ్డి ప్రసాద్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వీరలంకయ్య, వ్యక్తిగత కోచ్, నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు బొమ్మన రామారావు క్రియాశీలక పాత్ర పోషించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఏఎన్ఎం కమలనాభరావు ప్రోత్సాహం అందించారు.

పేదింట అంతర్జాతీయ గుర్తింపు..

జ్యోతి వరప్రసాద్‌ది నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు కోటేశ్వరరావు, లలితలు చేపల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తుంటారు. తండ్రి కోటేశ్వరరావు పుట్‌బాల్ క్రీడాకారుడు కావడంతో అదే ఆసక్తితో గ్రామానికి సమీపంలోని మైదానంలో కోచ్, నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు బొమ్మన రామారావు వద్ద కుమారుడికి కబడ్డీ క్రీడలో శిక్షణ ఇప్పించాడు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఆడిన మ్యాచ్‌లు తక్కువే అయినా ప్రో కబడ్డీ రూపంలో వరించిన అదృష్టం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది.

వెల్లివిరిసిన ఆనందం..

ఆ రోజు ప్రో కబడ్డీ చాంపియన్‌షిప్ సీజన్-5 మొదటి మ్యాచ్ ప్రారంభమవుతోంది. అందరిలానే పాండ్రంకి జ్యోతివరప్రసాద్ కూడా టీవీ చూస్తున్నాడు. ఇంతలో తన వ్యక్తిగత కోచ్ బొమ్మన రామారావు నుంచి ఫోన్ వచ్చింది. వరప్రసాద్ తెలుగు టైటాన్ జట్టుకు ఎంపికైనట్టు చెప్పడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. తక్షణమే బయలుదేరి హైదరాబాద్‌లో ఉన్న జట్టులో చేరాలని కోచ్ చెప్పడంతో ప్రసాద్ సంతోషానికి అవధులు లేవు.



ప్రాక్టీస్‌లో లే పంగా అంటూ..

అవకాశం వస్తుందనుకోలేదు..

ప్రో కబడ్డీకి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది. ఇంత మంచి అవకాశం వస్తుందనుకోలేదు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ప్రసాదరావు, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వీరలంకయ్య, కోచ్ బొమ్మన రామారావు, జిల్లా కార్యదర్శి కమలనాభరావులకు కృతజ్ఞతలు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో ఆడే అవకాశం లభించడం గర్వంగా ఉంది. తెలుగు టైటాన్స్ పేరిటపై ఉన్న జట్టులో తెలుగు వాడిగా గుర్తింపు లభించింది. ఇప్పటి వరకు సీజన్-5లో మా జట్టు 9 మ్యాచ్‌లు ఆడింది. ఒక్క సారి అవకాశం రాలేదు. మరో 11 మ్యాచ్‌లు ఆడనుంది. తప్పనిసరిగా అవకాశం వస్తుంది. మంచి పేరు తెచ్చుకుంటా.

– **పాండ్రంకి జ్యోతివరప్రసాద్**, కబడ్డీ క్రీడాకారుడు, తెలుగు టైటాన్స్ జట్టు రైట్ కవర్ డిఫెండర్

అభినందిస్తున్నా..

కబడ్డీ అంటే గుర్తుకు వచ్చేది వై.భగవాన్ దాసు. అలాంటి మహానుభావుడు శిష్యుడు ఇజ్జపురెడ్డి ప్రసాదరావు భారతదేశంలో కబడ్డీలో మొట్టమొదటి ద్రోణాచార్య అవార్డు సాధించారు. నెల్లిమర్లకు చెందిన ప్రసాద్ ఎంపికలో ఆయన పాత్ర కీలకం. ప్రస్తుతం ప్రో కబడ్డీ లీగ్ పోటీలు ఆర్గనైజింగ్ కమిటీలో ముఖ్య భూమికి పోషిస్తున్న ప్రసాదరావును జిల్లా తరపున అభినందిస్తున్నా.

– **అప్పసాని రంగారావు దొర**, చైర్మన్ జిల్లా కబడ్డీ సంఘం

గర్వంగా ఉంది

జ్యోతి వరప్రసాద్ తెలుగు టైటాన్స్ జట్టుకు ఎంపిక కావడం గర్వంగాఉంది. ప్రో కబడ్డీ ఆర్గనైజింగ్ కమిటీ నుంచి నాకు ఫోన్ చేసి ప్రసాద్ ఎంపికైనట్టు చెప్పారు. నేను జిల్లా కార్యదర్శిగా ఉన్న సమయంలో జిల్లా క్రీడాకారునికి మంచి గుర్తింపు రావడం శుభదాయకం.

–**ఏ.ఎం.ఎస్ కమలనాభరావు**, జిల్లాకబడ్డీ సంఘం కార్యదర్శి

సంతోషంగా ఉంది..


గతంలో నా వద్ద శిక్షణ పొందిన పైడి కోటేశ్వరరావు ఇండియా కబడ్డీ జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికై రెండు ఇండియా సార్లు శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నాడు. కొద్దిపాటిలో ఇండియా జట్టులో స్థానం కోల్పోయాడు. నేను ఉద్యోగ విరమణ పొందేలోపు అలాంటి అవకాశం మరో క్రీడాకారునికి వస్తుందో.. రాదోనని మదనపడ్డాను. జ్యోతి వరప్రసాద్ తెలుగు టైటాన్స్ జట్టుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. నా క్రీడా శిక్షణలో ఇదొక మైలురాయి.

–**బొమ్మన రామారావు**, కోచ్

సకల కళల సమాహారం 'హరికథ'

- మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి, యాంకర్ శిల్పా చక్రవర్తి

విజయనగరం టౌన్: సకల కళల సమాహారం హరికథ అని మిమిక్రీ, మూవీ ఆర్టిస్టు శివారెడ్డి, యాంకర్ శిల్పా చక్రవర్తిలు పేర్కొన్నారు. విశాఖలో ఓ కార్యక్రమానికి వచ్చిన వీరు మూవీ ఆర్టిస్టు కల్యాణి అభ్యర్థన మేరకు విజయనగరంలోని ఆదిభట్ల 153వ జయంతి మహోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సాక్షి'తో కాసేపు ముచ్చటించారు. ఆదిభట్ల నారాయణదాసు ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఉత్సవాల నిర్వహకుల ప్రోత్సాహం ఎనలేనిదన్నారు. హరికథ సకల కళల సమాహారం, ఎన్నో మంచి, ఆసక్తికరమైన విషయాలను విశ్లేషించి చెప్పడం అత్యద్భుతమని పేర్కొన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందించినప్పుడే కళాకారులకు, కళలకు ఆదరణ ఉంటుందన్నారు. కళారంగం ఉన్నతమైన స్థాయికి చేరుకుంటుందన్నారు. అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కుతున్న మేడమీద అబ్బాయి అనే సినిమాలోను, ఎస్.శంకర్ దర్శకత్వంలో సునీల్ హీరోగా చేస్తున్న మూవీలో నటిస్తున్నట్టు వెల్లడించారు. శ్రీధర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న 'చచ్చిందిరా గొర్రె' కామెడీ మూవీలో ఓ పాత్రలో కనిపిస్తానన్నారు. ఇప్పటివరకు వందకు పైగా చిత్రాల్లో నటించానని, 3,800కి పైగా ప్రపంచ వ్యాప్తంగా మిమిక్రీ షోలు ఇచ్చానన్నారు. యాంకర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ హరికథలు విన్నానని, ప్రత్యక్షంగా చూడటం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. నేటితరంతో పాటూ రాబోయే తరానికి హరికథ విలువలు తెలియాలన్నారు. అందుకోసం నిర్వహకులు పడుతున్న శ్రమ ఎనలేనిదన్నారు.



శివారెడ్డి, శిల్పా చక్రవర్తి

సరదా సరదాగా..



సాలూరులో చిన్నారుల నృత్యహోరు..



కుర్చీ ఆటలో చైర్‌పర్సన్, మహిళలు



యోగా చేస్తోన్న కమిషనర్ ఎం.ఎం.నాయుడు తదితరులు

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే సాలూరు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉండే జాతీయ రహదారి ఆదివారం జనంతో సందడిగా మారింది. హ్యాపీ సండేలో భాగంగా యువతీయువకులు, చిన్నారులు ఆటపాటలతో సరదాగా గడిపారు. కబడ్డీ, ఖోఖో, కుర్చీ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కుర్చీ ఆటలో మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి విజేతగా నిలిచారు. సినీ గీతాలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. విద్యార్థులు, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులకు స్థానిక శ్రీరామ యోగా సెంటర్ గురువు రాజు యోగా శిక్షణ ఇచ్చారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు బహుమతులు అందజేశారు.

–సాలూరు